# మనం

జనం కోసం అక్షర యజ్ఞం..

అమరావతి
శుక్రవారం
11-10-2024
వెల. రూ.5
• సంపుటి : 8 • సంచిక: 290
పేజీలు : 8

Amaravathi | Tirupathi | Kurnool | Eluru | Visakhapatnam | Ananthapuramu | Kadapa | Hyderabad | Karimnagar | Nizamabad | Nallagonda | Mahaboobnagar | Warangal | Khammam





లావోస్‌లో ప్రధాని

## పర్యటన

ప్రపంచంలో ఉద్రిక్తతల మధ్య భారత్-ఆసియాన్ స్నేహం చాలా ముఖ్యం

ప్రధాని మోదీకి ప్రవాస భారతీయులు ఘనస్వాగతం

భవిష్యత్తు దిశను రూపొందించడానికే ఆసియన్ నేతలతో చర్చ

ప్రధాని మోదీ

**న్యూఢిల్లీ, అక్టోబర్ 10 :** ప్రధాని మోదీ లావోస్ పర్యటనలో ఉన్నారు. రెండు రోజుల పర్యటన కోసం గురువారం మోదీ లావోస్ వెళ్లారు. 21వ శతాబ్దం భారతదేశం, ఆసియాన్ దేశాల శతాబ్దంగా ప్రధాని మోదీ అభివర్ణించారు. లావోస్ వేదికగా 21వ 'ఆసియాన్- ఇండియా సమ్మిట్'లో ప్రధాని మోదీ పాల్గొని ప్రసంగించారు. ప్రపంచంలోని కొన్ని ప్రాంతాలు ఘర్షణలు, ఉద్రిక్తతలు ఎదుర్కొంటున్న సమయంలో భారతదేశం-ఆసియాన్ స్నేహం ముఖ్యమైనదన్నారు. వచ్చే 2025వ ఏడాది ఆసియాన్-భారత **మిగతా 2లో...**



2

జమిలికి మేం

## వ్యతిరేకం

కేరళ అసెంబ్లీ తీర్మానం

సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధమన్న శాసన సభ

ఆలోచన విరమించుకోవాల్న సీఎం పినరయ్



# కన్నీటి వీడ్కోలు

అశ్రునయనాలతో రతన్ టాటా అంతిమ యాత్ర

శోకసంద్రమైన ముంబై నగరం

వేలాదిగా తరలివచ్చిన అభిమానులు

పార్సీ సంప్రదాయాలతో రతన్ టాటా అంత్యక్రియలు

మహారాష్ట్ర ప్రభుత్వ అధికార లాంఛనాలతో నిర్వహణ

అమిత్ షా, సీఎం షిండే, చంద్రబాబు

పారిశ్రామిక దిగ్గజాల నివాళి



**రతన్ టాటాకు భారత రత్న!**

మహా కేబినేట్ ప్రతిపాదన

'గుడ్ బై మై డియర్ లైట్ హౌస్..' టాటా మరణంపై శంతను ఎమోషనల్ పోస్ట్

రతన్ టాటా మృతికి రాష్ట్రపతి, ప్రధాని సంతాపం

రతన్ మృతికి రాహుల్ గాంధీ సంతాపం

రతన్ టాటా మరణంపై సీఎం రేవంత్ దిగ్భ్రాంతి

వివరాలు 7లో..



## దేశానికి తీరని లోటు

రతన్ టాటా మృతిపై చంద్రబాబు

నవతరం పారిశ్రామికవేత్తలకు ఆదర్శప్రాయులు : డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్

2

పారిశ్రామిక దిగ్గజానికి మంత్రి మండలి నివాళి

కేబినెట్ చర్చల అజెండా వాయిదా...



## విశాఖ ఉక్కుకు సాయం మరింత జాప్యం!



కేంద్రం 'రివైవల్' డిసెంబరులోనే

రూ.7,500 కోట్ల అప్పులను నిరర్థక ఆస్తులుగా ప్రకటించే అవకాశం

సెయిల్‌లో విలీనానికి సంఘాల పట్టు

**విశాఖపట్నం, అక్టోబర్ 10 (మనం న్యూస్) :** విశాఖపట్నం స్టీల్‌ప్లాంటు తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో ఉంది. రోజువారీ కార్యకలాపాలకు కూడా నిధులు లేని పరిస్థితి ఏర్పడింది. జీతాలు సైతం సగమే చెల్లిస్తు న్నారు. రోజుకు 21 వేల టన్నుల ఉక్కును ఉత్పత్తి చేయాల్సిన ప్లాంటులో ఇప్పుడు 4వేల టన్నులకు మించి - **మిగతా 2లో...**



అడ్వాన్సుగా విడుదల

## పోలవరానికి రూ.2,348 కోట్లు

కేంద్ర జల శక్తి శాఖ షరతులు

వివరాలు 2లో

అందులో 75% ఖర్చు చేస్తేనే తదుపరి నిధులు

నిర్దేశిత పనులకే వాటిని వినియోగించాలి

ఆ మేరకు రాష్ట్ర ప్రభుత్వ ధ్రువీకరణ తప్పనిసరి

మరో రూ.459 కోట్లు రీయింబర్స్‌మెంట్



## ఏపీకి వెళ్లండి

ఐఏఎస్, ఐపీఎస్‌లకు కేంద్రం షాక్

ఆమ్రపాలి, రొనాల్డ్ రోస్, తదితరులను ఏపీకి కేటాయింపు

5

వెంటనే రిపోర్టు చేయాలని కేంద్రం ఆదేశాలు

## నేటి నుంచి రేషన్‌కార్డుపై తక్కువ ధరకే వంటనూనెలు



లీటరు పామోలిన్ రూ.110, సన్‌ఫ్లవర్ ఆయిల్ రూ.124

పౌరసరఫరాలశాఖ మంత్రి నాదెండ్ల మనోహర్

**అమరావతి, అక్టోబర్ 10 (మనం న్యూస్) :** రాష్ట్రంలోని అన్ని దుకాణాల్లో శుక్ర వారం నుంచి నెలాఖరు వరకు పామోలిన్ లీట రు (850 గ్రాములు) రూ.110, సన్‌ఫ్లవర్ ఆయిల్ లీటరు (910 గ్రాములు) రూ.124 చొప్పున విక్రయించనున్నట్లు - **మిగతా 2లో...**



చంద్రప్రభ వాహనంపై ఊరేగిన శ్రీవారు

వైభవంగా సాగుతున్న బ్రహ్మోత్సవాలు

2

## కష్టాలు ఎవ్వరికీ శాశ్వతం కాదు...

చీకటి తరవాత వెలుగు తప్పదు

విలువలు, విశ్వసనీయతే శ్రీరామరక్ష

మోపిదేవికి ఏం అన్యాయం చేశానని వెళ్లాడు

రేపల్లె నియోజకవర్గ సమీక్షలో జగన్



వివరాలు 2లో..

తెలుగు రాష్ట్రాలకు కేంద్ర పన్నుల వాటా విడుదల

2

ఏపీకి రూ. 7,211 కోట్లు, తెలంగాణకు రూ. 3,745 కోట్లు

మోడీ.. 'విశ్వగురు కాదు.. విష పురుగు'

మోడీ హఠావో.. దేశ్ బచావో నినాదం బలపడుతోంది

2

ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల

మనం
Follow : @Manamnews
జనరల్



## లావోస్‌లో ప్రధాని పర్యటన

మొదటి పేజీతరువాయి...

పర్యాటక సంవత్సరమని తెలిపారు. 10 సంవత్సరాల క్రితం యాక్ట్ ఈస్ట్ పాలసీని ప్రకటిం చినట్లు తెలిపారు. ఈ ప్రాంత యువత ఉజ్వల భవిష్య త్తుకు కట్టుబడి ఉన్నామన్నారు. 2019లో ఇండో-పసిఫిక్ మహాసముద్రాల కార్యక్రమాల ప్రస్తావిస్తూ.. గతేడాది ప్రాంతీయ భద్రత, స్థిరత్వం కోసం సముద్ర కార్యక్రమాలు ప్రారంభించినట్లు మోదీ తెలిపారు. గత దశాబ్దంలో ఆసియాన్ దేశాలతో భారతదేశ వాణిజ్యం దాదాపు రెండింతలు పెరిగి 130 బిలియన్ డాలర్లకుపైగా ఉందన్నారు. 10 అంశాలతో కూడిన కార్యాచరణ ప్రణాళికను ప్రకటిస్తున్నట్లు చెప్పారు. నలంద విశ్వవిద్యాలయంలో స్కాలర్‌షిప్‌లు రెట్టింపు చేస్తామని.. భారత్‌లోని వ్యవసాయ విశ్వవిద్యాల యాల్లో ఆసియాన్ విద్యార్థులకు కొత్త గ్రాంట్లు ఇస్తామని అన్నారు. ప్రధాని మోదీకి స్థానిక డబుల్ ట్రీ హోటల్లో ప్రవాస భారతీయులు ఘనస్వాగతం పలికారు. చిన్నారులను ఆప్యాయంగా పలకరించి ఆటోగ్రాఫ్‌లు ఇచ్చారు. మోదీకి ఎన్నారైలు జాతీయ జెండాలు, కళాకృతులు అందజేశారు. అనంతరం స్థానిక యువకులతో కలిసి ప్రధాని మోదీ గాయత్రీ మంత్రం సహా వివిధ శ్లోకాలను పఠించారు. బౌద్ధ భిక్షువులతో కలిసి ప్రధాని మోదీ ప్రార్థనలు చేశారు. లావోస్ సంస్కృతి, వారసత్వ కట్టడాలు, ప్రాచీన కళల వివరాలతో ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్‌ను ప్రధాని తిలకించారు.

## తెలుగు రాష్ట్రాలకు కేంద్ర పన్నుల వాటా విడుదల

**న్యూఢిల్లీ, అక్టోబర్ 10 (మనం న్యూస్):** కేంద్ర పనుల్లో రాష్ట్రాలకు చెల్లించాల్సిన వాటాలను కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ గురువారం విడుదల చేసింది. ఇందులో తెలుగు రాష్ట్రాలకు కలిపి దాదాపు రూ.11 వేల కోట్లు విడుదల చేసింది. ఆంధ్రప్రదేశ్‌కు రూ. 7,211 కోట్లు, తెలంగాణకు రూ.3,745 కోట్లు విడుదలయ్యాయి. అన్ని రాష్ట్రాలకు కలిపి రూ.1,78,173 కోట్లు రిలీజ్ చేశారు. అక్టోబరు, 2024లో చెల్లించాల్సిన సాధారణ వాయిదాకు అదనంగా ఒక ముందస్తు వాయిదా వేస్తున్నట్లు కేంద్రం ప్రకటించింది. ముందస్తు వాటాగా రూ.89,086.50 కోట్లతో కలిపి మొత్తం రూ.1,78,173 కోట్లు రిలీజ్ చేసింది. పండుగల సీజన్‌ను దృష్టిలో ఉంచుకుని, రాష్ట్రాలు మూలధన వ్యయాన్ని వేగవంతం చేయడానికి అనుగుణంగా ఈ నిర్ణయం తీసుకు న్నామని కేంద్రం తెలిపింది. రాష్ట్రాలు అభివృద్ధి, సంక్షేమ వ్యయాలకు ఆర్థిక సాయం అందించడానికి నిధులు విడుదల చేసినట్లు తెలిపింది.

## జమిలికి మేం వ్యతిరేకం

**తిరువనంతపురం, అక్టోబర్ 10 :** దేశంలో జమిలి ఎన్నికలపై జోరుగా చర్చ జరుగుతున్న వేళ కేరళ రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. జమిలి ఎన్నికల ఆలోచన విరమించుకోవాలని కేరళ ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు గురువారం ఆ రాష్ట్ర అసెంబ్లీ తీర్మానం చేసింది. దేశవ్యాప్తంగా ఒకేసారి ఎన్నికలు నిర్వహించడం అప్రజాస్వామికం, దేశ సమైఖ్యతకు హానికరం అని తీర్మానంలో పేర్కొంది. కాగా దేశంలో జమిలి ఎన్నికలకు కేంద్ర కేబినెట్ ఇటీవల ఆమోద ముద్ర వేసిన సంగతి తెలిసిందే. వన్ నేషన్ వన్ ఎలక్షన్ పై మాజీ రాష్ట్రపతి రామ్ నాథ్ కోవింద్ కమిటీ రూపొందించిన నివేదికను మంత్రి మండలి ఓకే చెప్పింది. దీంతో రాబోయే పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో దీనికి సంబంధించిన బిల్లును ప్రవేశపెట్టే అవకాశాలు ఉన్నాయనే చర్చ జరుగుతున్నది. ఈ క్రమంలో జమిలి ఎన్నికలకు దేశమంతటా సంపూర్ణ మద్దతు తెలపాల్సిన అవసరం ఉందని నిన్న ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు సైతం వ్యాఖ్యానించారు. ఇటువంటి తరుణంలో కేరళ అసెంబ్లీ జమిలిని వ్యతిరేకిస్తూ చేసిన తీర్మానం ఆసక్తిగా మారింది.

# పోలవరానికి రూ.2,348 కోట్లు

**అమరావతి, అక్టోబర్ 10 (మనం న్యూస్) :** పోలవరం ప్రాజెక్టుకు కేంద్ర జల శక్తి శాఖ తొలిసారిగా అడ్వాన్స్ నిధులు విడుదల చేసింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రూ.2,348 కోట్లు విడుదల చేస్తూ గురువారం ఆదేశాలు జారీ చేసింది. ఆ నిధులను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఖాతాకు సర్దుబాటు చేయాలని సీనియర్ జాయింట్ కమిషనర్ డీసీ భట్ దిల్లీలోని ప్రిన్సిపల్ ఎకౌంట్స్ అధి కారికి లేఖ రాశారు. రెండు రోజుల కిందట ఆర్థిక శాఖ ఈ నిర్ణయం తీసుకోగా దానికి అనుగుణంగా కేంద్ర జలశక్తి శాఖ ఆదేశాలిచ్చిం ది. పోలవరం ప్రాజెక్టు నిర్మాణా నికి కేంద్ర బడ్జెట్లోని కంటింజెన్సీ ఫండ్ నుంచి అడ్వాన్సుగా నిధులు విడుదల చేయాలని నిర్ణయిం చారు. నాబార్డు రుణం ద్వారా కాకుండా కేంద్ర బడ్జెట్ నుంచే నిధులిస్తున్నారు. దీంతోపాటు మరో రెండు కేటగిరీల కింద కూడా గతంలో చేసిన ప్రాజెక్టు పనులకు కేంద్ర జల శక్తి శాఖ.. నిధులు రీయింబర్స్ చేస్తూ నిర్ణయం తీసుకుంది. ఒక కేటగిరీలో రూ.383.227 కోట్లు, మరో కేటగిరీలో రూ.76.463 కోట్లు విడుదల చేస్తూ ఆదేశాలిచ్చింది. దీంతో పోలవరం ప్రాజెక్టు నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వానికి మొత్తం రూ.2,807 కోట్లు విడుదలయ్యాయి.

### షరతులు ఇవీ..

పోలవరం ప్రాజెక్టుకు అడ్వాన్సుగా నిధులిచ్చేందుకు నిర్ణయం తీసుకున్న కేంద్ర ప్రభుత్వం.. దీనికి కొన్ని షరతులు విధించింది.

ప్రస్తుతం ఇచ్చిన రూ.2,348 కోట్లలో 75 శాతం నిధులు ఖర్చు చేస్తేనే తదుపరి విడత నిధులు విడుదల చేస్తాం.

తదుపరి విడత నిధులు విడుదల చేయాలంటే నిర్దేశిత లక్ష్యాల ప్రకారం పోలవరం నిర్మాణ పనులు జరగాలి. ఆలస్యమైతే స్పష్టమైన కారణాలు గుర్తించాలి. చక్కదిద్దేందుకు ఏం చర్యలు తీసుకుంటున్నారో రాష్ట్ర ప్రభుత్వం.. పోలవరం ప్రాజెక్టు అథారిటీ, కేంద్ర జల శక్తి శాఖకు తెలియజేయాలి.

పోలవరం పనులు పూర్తి చేసేందుకు సమన్వయ వ్యవస్థను ఏర్పాటు చేసుకోవాలి.

కేంద్ర మంత్రిమండలి ఆమోదించిన ప్రకారం, రాష్ట్ర ప్రభుత్వం అంగీకరించిన ప్రకారం పోలవరం ప్రాజెక్టు సవరించిన నిర్మాణ షెడ్యూల్ను ఒప్పందంలో పొందుపర్చాలి.



ఇప్పుడిస్తున్న కేంద్ర ప్రభుత్వ నిధులను ఒప్పందంలో పేర్కొన్న పనులకే వెచ్చించాలి.

నిర్దేశిత పనులకే ఆ నిధులు వినియోగించినట్లు రాష్ట్ర జలవనరుల శాఖ ముఖ్య కార్యదర్శి నుంచి పోలవరం ప్రాజెక్టు అథారిటీ ధ్రువీకరణ పత్రాలు తీసుకోవాలి. వాటిని కేంద్ర జలశక్తిశాఖకు పంపాలి.

ఈ నిధులకు సంబంధించిన ఖాతాలు కాగ్ అధికారులకు అందుబాటులో ఉంచాలి. ప్రతి త్రైమాసికంలో ప్రాజెక్టు ఆర్థిక పురోగతిపై కేంద్రానికి అథారిటీ నివేదికలు సమర్పించాలి.



# దేశానికి తీరని లోటు

**అమరావతి, అక్టోబర్ 10 (మనం న్యూస్) :** ప్రముఖ పారిశ్రామికవేత్త, పద్మ విభూషణ్ రతన్ టాటా ఆకస్మిక మృతి పట్ల రాష్ట్ర మంత్రిమండలి సంతాపం తెలి పింది. గురువారం అమరావతి సచివాలయంలో కేబినెట్ భేటీకి ముందు రతన్ చిత్రపటానికి సీఎం చంద్రబాబు, మంత్రులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం సీఎం చంద్రబాబు అధ్యక్షతన మంత్రి మండలి సమావేశమై రతన్ టాటాకు ఘనంగా నివాళులర్పించింది. ఆయన మృతికి సంతాపంగా సీఎం చంద్రబాబు, మంత్రులు రెండు నిమిషాలపాటు మౌనం పాటించారు. అనంతరం ఇతర అంశాలను చర్చించకుండా సమావేశాన్ని వాయిదా వేశారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ... దిగ్గజ వ్యాపారవేత్త రతన్ టాటా దేశానికి చేసిన సేవలను ప్రశంసించారు. 'విలువలతో కూడిన వ్యాపారంతో రతన్ టాటా ఒక పెద్ద బ్రాండ్ను సృష్టించారు. సంపదను సృష్టిం చడమే కాదు... ఆ సంపదను సమాజంలో అన్ని వర్గాలకు చేరేలా ఆయన ఎంతో కృషి చేశారు. రతన్ టాటా మృతి పారిశ్రామిక రంగానికి, దేశానికీ తీరని లోటు' అని సీఎం అన్నారు. కేబినెట్ భేటీ అనంతరం రతన్ టాటా భౌతిక కాయానికి నివాళుల ర్పించడానికి సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ ముంబై బయలుదేరి వెళ్లారు.

### అనారోగ్య కారణంగా కేబినెట్‌కు హాజరుకాని డిప్యూటీ సీఎం

అనారోగ్య కారణంగా గురువారం జరిగిన కేబినెట్ సమావేశానికి హాజరుకాని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఓ ప్రకటన చేశారు. 'భారత పారిశ్రామిక రంగానికి దీప శిఖల్లాంటి సంస్థల్లో టాటా గ్రూపు ఒకటి. యువతలో ప్రతిభను ఎంతో ప్రోత్సహిం చారు. స్టార్టప్ సంస్థలకు అండగా నిలిచారు. కొవిడ్ విపత్కర సమయంలో రూ.1,500 కోట్లు విరాళం ప్రకటించి తనలోని దానగుణాన్ని చాటారు. రతన్ టాటా నవతరం పారిశ్రామికవేత్తలకు ఆదర్శప్రాయులుగా నిలిచారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నా' అంటూ పవన్ నివాళులర్పించారు. మంత్రి అచ్చెన్న మాట్లాడుతూ, 'కోట్ల మంది ప్రజల హృదయాల్లో రతన్ టాటా జీవించే ఉంటారు.

కార్పొరేట్ రంగంలో వృద్ధి చెందుతూనే సామాన్యుల సంక్షేమం, అభివృద్ధిని సమాంతరంగా ఆకాంక్షించిన మహోన్నత మానవతావాది' అని కొనియాడారు. మంత్రి పయ్యావుల కేశవ్ నివాళులర్పిస్తూ... 'లక్షలాది మందికి ఉపాధి కల్పించిన టాటా గ్రూప్ను నాణ్యతకు నమూనాగా ఎస్టాబ్లిష్ చేశారు' అని కొనియాడారు. మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ఓ ప్రకటన చేస్తూ... గొప్ప మానవతావాది రతన్ టాటా మరణం పారిశ్రామిక రంగానికి, దేశానికి తీరని లోటని అన్నారు. కాగా, 'ప్రపంచ పారిశ్రామిక ధీరుడు, విలువలే ఆస్తిగా ఎదిగిన మానవతావాది రతన్టాటా' అని ఎమ్మెల్సీ అశోక్బాబు, తెలుగు రైతు అధ్యక్షుడు మర్రెడ్డి శ్రీనివాసరెడ్డి, మీడియా కోఆర్డినేటర్ డి.నరేంద్రబాబు అన్నారు.

### పరిశ్రమల శాఖ అధికారుల నివాళులు

రతన్ టాటా మృతి పట్ల రాష్ట్ర పరిశ్రమల శాఖ ఉన్నతాధికారులు సంతాపం ప్రకటించారు. గురువారం ఉదయం మంగళగిరిలోని ఏపీఐఐసీ భవన్లోని ఆ శాఖ కార్యాలయంలో సంతాప సభ నిర్వహించారు. పరిశ్రమల శాఖ డైరెక్టర్ డాక్టర్ చెరుకూరి శ్రీధర్, ఇతర ఉన్నతాధికారులు, సిబ్బంది రతన్ టాటా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

### టాటా సేవలు చిరస్మరణీయం: ఏపీ చాంబర్స్

ప్రముఖ పారిశ్రామికవేత్త రతన్ టాటా దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయమని రాష్ట్ర పరిశ్రమల సమాఖ్య (ఏపీ చాంబర్స్) ప్రతినిధులు సంతాపం ప్రకటించారు. సమాఖ్య అధ్యక్షుడు పొట్లూరి భాస్కరరావు, ఇతర ఆఫీసు బేరర్లు గురువారం విజయవాడలోని చాంబర్స్ కార్యాలయంలో రతన్ టాటా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

### తైలవర్ణ చిత్రంతో టాటాకు నివాళులు

రాజమహేంద్రవరం సిటీ, అక్టోబరు 10: దేశం గర్వించదగ్గ పారిశ్రామికవేత్త, గొప్ప మానవతావాది రతన్ టాటా మృతి పట్ల తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరానికి చెందిన ప్రముఖ చిత్రకారుడు, స్టోకర్వ్ అధినేత హరి తాడోజు నివాళులర్పించారు. 'భరతమాత గుండెల్లో రతన్ టాటా ఎప్పుడూ చిరంజీవే' అని చెబుతూ తైలవర్ణ చిత్రాన్ని గీసి శ్రద్ధాంజలి ఘటించారు.

## విశాఖ ఉక్కుకు సాయం మరింత జాప్యం!

మొదటి పేజీతరువాయి...

ఉత్పత్తి జరగడం లేదు. దీనివల్ల స్థిరవ్యయాలు భారంగా మారి ప్లాం టు నెత్తిన అప్పుల భారం పెరిగిపోతోంది. నిర్వహణ మూలధనం సమ కూర్చాలని, ముడి పదార్థాలైన ఇరన్ ఓర్, కోకింగ్ కోల్ అందించాలని ఉద్యోగ, కార్మిక సంఘాలు చాలాకాలం నుంచి డిమాండ్ చేస్తున్నాయి. లేదంటే సెయిల్లో విలీనం చేయాలని డిమాండ్ చేస్తున్నాయి. ఈ విలీన ప్రక్రియను అమలు చేస్తే రెండు వారాల్లో రెండు బ్లాస్ట్ ఫర్నేస్(బీఎఫ్) అందుబాటులోకి వచ్చి ఉత్పత్తి 14వేల టన్నులకు చేరుతుందని ఉద్యోగు లు చెబుతున్నారు. ఇంకో నెల రోజుల్లో మూడో బ్లాస్ట్ ఫర్నేస్కు మర మ్మతులు పూర్తి చేసి దాన్నికూడా అందుబాటులోకి తీసుకురావచ్చునని అంటున్నారు. అలాచేస్తే డిసెంబరు నెలాఖరుకు రోజు వారీ ఉత్పత్తి 21వే ల టన్నులకు చేరుతుందని, నెలవారీ అమ్మకాలు రూ.2,500 కోట్లు దాటుతాయంటున్నారు. విశాఖ స్టీల్‌ప్లాంటును ఆనుకుని ఉన్న అదానీ గంగవరం పోర్టు ద్వారా సెయిల్ కోకింగ్ కోల్‌ను విదేశాల నుంచి తెప్పించుకుంటోంది. స్టీల్ప్లాంటు విలీనానికి ఆమోదం తెలిపితే కోకింగ్ కోల్ సమస్య తీరిపోతుంది. పక్క పోర్టులో ఉన్న సరుకును ఉపయో గించుకోవచ్చు. అలాగే ఎన్ఎండీసీ ద్వారానే సెయిల్ కూడా ఐరన్ ఓర్ తీసుకుంటోంది. అది కూడా విశాఖపట్నం మీదగానే వెళ్తున్నందున స్టీల్ ప్లాంటుకు ఆ విషయంలోను సానుకూలత ఉంది. కాగా, కేంద్ర ఉక్కు శాఖ చేస్తున్న ప్రతిపాదనలు పరిశీలిస్తే.. సెయిల్లో విలీనం చేసే ఆలోచన లేదని అర్థమవుతోంది. స్టీల్‌ప్లాంటు తక్షణం ఊపిరి పీల్చుకునే విధంగా ఇప్పటికే రూ.500 కోట్లు గ్రాంటుగా సమకూర్చింది. వీటిని చట్టబద్ధమైన చెల్లింపులకే వినియోగించాలని ఆదేశించింది. తర్వాత మరో 1,140 కో ట్లు సమకూర్చింది. వీటిని ముడిసరకు సరఫరా దారులకు, తక్షణ చెల్లిం పులకు వినియోగించాలని సూచించింది. ఆర్ఐఎన్ఎల్‌కు 35వేల కోట్ల అప్పులు ఉన్నట్టు తేల్చింది. బ్యాంకులకు రూ.18వేల కోట్లు బకాయి ఉం దని, దీనిలో ఎస్బీఐకే రూ.10,500కోట్లు ఇవ్వాల్సి ఉన్నట్టు గుర్తించారు. ఈ నేపథ్యంలో స్టీల్ప్లాంటు నిలదొక్కుకోవడానికి ఉక్కుశాఖ పునరుద్ధరణ ప్రణాళిక రూపొందించింది. దానిని డిసెంబరులో అమలు చేయాలని భా విస్తున్నారు. దీనిలో భాగంగా అప్పుల్లో రూ.7,500 కోట్లను నిరర్థక ఆస్తు లుగా పేర్కొని రద్దు చేయాలని భావిస్తున్నట్టు తెలిపింది. ప్లాంటు నడప డానికి ముడిపదార్థాలు ఎలా సమకూరుస్తారనేది ప్రశ్నగా మారింది.

## మోడీ.. విశ్వగురు కాదు.. విష పురుగు

**విజయవాడ, అక్టోబర్ 10 (మనం న్యూస్):** కుట్ర రాజకీయాలకు కేరాఫ్ బీజేపీ అంటూ ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల ఘాటుగా విమర్శలు చేశారు. కాంగ్రెస్‌పై ప్రధాని మోదీ చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించిన ఆమె.. అంతే స్థాయిలో కౌంటర్ ఇచ్చారు. మోడీ హఠావో.. దేశ్ బచావో అనే నినాదం నిజమవుతుందన్నారు. 10 ఏళ్లుగా దేశం వెలుగుతుందని పచ్చి అబద్దాలు చెప్తున్న మోడీ.. 'విశ్వగురు కాదు.. విష పురుగు' అని ప్రజలకు అర్థం అవుతోందంటూ తీవ్ర వ్యాఖ్యాలు చేశారామె. విద్వేషాన్ని పెంచేది మోడీ.. ప్రేమను పంచేది రాహుల్ అని అన్నారు. పచ్చ కామెర్లోడికి లోకమంతా పచ్చగా కనిపించినట్లు ప్రధాని మోడీ తీరు ఉందంటూ ఘాటైన వ్యాఖ్యలు చేశారు. దేశంలో విద్వేషాలను రెచ్చగొట్టేది, కుల,మతాల మధ్య చిచ్చు పెట్టేది, విభజన రాజకీయాలు చేసేది బీజేపీనే అని విమర్శలు గుప్పించారు. కులమత రాజకీయాలకు జన్మస్థలం బీజేపీ అని అన్నారు. మతాన్ని కవచంలా అడ్డుపెట్టుకుని దర్జాగా దేశాన్ని దోచుకుంటోందంటూ విమర్శలు గుప్పించారు. దోస్తులకు సంపదను దోచిపెడుతూ.. కాంగ్రెస్‌ను విద్వేషాల ఫ్యాక్టరీ అని మోడీ అనడం, దొంగే దొంగ దొంగ అని అరిచినట్లుందన్నారు. చావు తప్పి కన్ను లొట్టపోయినట్లుంది హర్యానాలో బీజేపీ విజయం అని షర్మిల సెటైర్లు వేశారు. ఎన్నికల్లో కాంగ్రెస్ ఓడినా.. ప్రజల మనసులో బలంగా నాటిన ప్రేమ, ఐక్యత సందేశం



క్రమంగా ఉద్యమంగా, ఉప్పెనగా మారుతోందని బీజేపీ తెలుసుకోవాలన్నారు. కాంగ్రెస్ పార్టీ.. ప్రజలను ప్రజల మనసులను గెలిచిందనే విషయాన్ని బీజేపీ గ్రహించాలన్నారు. ఫత్ మొహబ్బత్‌కు మధ్య జరిగిన యుద్ధంలో ప్రేమనే గెలిచిందన్నారు షర్మిల. తెరుచుకుంటాయన్నారు. బీజేపీ, ఆర్ఎస్ఎస్ శక్తులు రాజ్యాంగం, ప్రజాస్వామ్యంపై దాడులు చేస్తుంటే.. కుల, మతాల మధ్య విభజన తెచ్చి ఊచకోత కోస్తుంటే.. ఎదిరించిన గొంతుకలను, నక్సల్స్, టెర్రరిస్టులు, హిందూ వ్యతిరేకులుగా పోల్చుతుంటే.. హక్కుల పరిరక్షణకు, కాంగ్రెస్ మాత్రమే ప్రత్యామ్నాయం అని దేశం నమ్ముతుంది. ఈ నమ్మకమే 2029లో దేశాన్ని కాంగ్రెస్ నిలబెడుతుంది. ప్రధానిగా రాహుల్ గాంధీని దేశం చూస్తుంది. అన్ని వర్గాల అభివృద్ధి, ప్రజా సంక్షేమం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం. కాంగ్రెస్ అందించేది ఆపన్న హస్తం, వాడిపోవటానికి అతి చేరువలో ఉన్నది కమలం.' అంటూ తనదైన శైలిలో కామెంట్స్ చేశారు షర్మిల.

## నేటి నుంచి రేషన్‌కార్డుపై తక్కువ ధరకే వంటనూనెలు

మొదటి పేజీతరువాయి...

పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. ఒక్కో రేషన్ కార్డుపై మూడు లీటర్ల పామోలిన్, ఒక లీటరు సన్ ఫ్లవర్ ఆయిల్ చొప్పున నిర్ణయించిన ధరలపై అందించనున్నట్లు వివరించారు. గురువారం విజయవాడలోని పౌరసరఫరాలశాఖ కార్యాలయంలో వంటనూనెల సరఫరాదారులు, ఛాంబర్ ఆఫ్ కామర్స్ సభ్యులు, వర్తక సంఘాల ప్రతినిధులతో నిర్వహించిన సమావేశంలో ఆయన ధరల నియంత్రణపై చర్చించారు. ఇండో నేసియా, మలేసియా, ఉక్రెయిన్ నుంచి దిగుమతులు తగ్గడంతో పాటు పన్నులు, ప్యాకేజి ఖర్చులు పెరగడంతో ధరలు పెరిగాయ ని వ్యాపారులు వివరించారు. వేర్వేరు ప్రాంతాల్లో వేర్వేరు ధరలు కాకుండా.. రాష్ట్రమంతా ఒకే ధరపై విక్రయించాలని మంత్రి మనోహర్ వారికి సూచించారు.

## కష్టాలు ఎవ్వరికీ శాశ్వతం కాదు..

**అమరావతి, అక్టోబర్ 10 (మనం న్యూస్):** కష్టాలు ఎప్పు డూ శాశ్వతంగా ఉండవని.. చీకటి తర్వాత వెలుగు తప్పకుండా వస్తుందని, ఇది సృష్టి సహజమని వైసీపీ అధినేత జగన్ చెప్పుకొ చ్చారు. విలువలు, విశ్వసనీయతే శ్రీరామరక్ష అని అన్నారు. వ్యక్తిత్వమే మనల్ని ముందుకు నడిపిస్తుంది.. మనం చేసిన మంచి పనులు ఎక్కడికీ పోలేదు. మనం చేసిన మంచి ప్రతి ఇంట్లో ఉందని పేర్కొన్నారు. రేపల్లె నియోజకవర్గంలో పార్టీ కార్యకర్తలు, స్థానిక ప్రజాప్రతినిధులతో మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్సీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి గురువారం సమావేశమయ్యా రు. ఈ సందర్భంగా జగన్ మాట్లాడుతూ... రేపల్లె నియోజకవర్గం లో అనుకోని పరిస్థితులు ఉత్పన్నమయ్యాయన్నారు. కార్యకర్తలు ఏ గ్రామంలోనైనా ఈ పనులన్నీ చేశామని గర్వంగా చెప్పుకోగల రన్నారు. చంద్రబాబులా అబద్దాలు ఆడలేకపోయామని విమర్శిం చారు. చంద్రబాబు అబద్దాలతో పోటీపడలేకపోయామన్నారు. ఒకవేళ అలాంటి అబద్దాలు చెప్పినా.. ఇవాళ ప్రజల ముందుకు వెళ్లలేని పరిస్థితి ఉండేదన్నారు. తెలుగుదేశం కార్యకర్తలు ప్రతి ఇంటికీ వెళ్లలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. పిల్లలు రూ.15వేలు గురించి అడుగుతారు.. మహిళలు రూ.18వేలు గురించి అడుగు తారు.. పెద్దవాళ్లు రూ.48వేల గురించి అడుగుతారు.. మన హ యాంలో ఇసుక మీద ప్రభుత్వానికి డబ్బులు వచ్చేవి.. ఇవాళ ఉచితం లేదు కానీ రెట్టింపు కన్నా, ఎక్కువరేట్లకు అమ్ముతున్నార ని అంటూ మండిపడ్డారు. చంద్రబాబు అబద్దాలు చెప్పారని.. ప్రజలను అబద్దాలతో మోసం చేశారన్నారు. ఆ మోసాలకు గురై న ప్రజలు ఆగ్రహంతో ఉన్నారన్నారు. అన్నీ చేసిన వైసీపీకే ఇలా అయితే, ప్రజలను ఇంతలా మోసం చేసిన చంద్రబాబును ప్రజలు ఏం చేస్తారో అని... చంద్రబాబుకు సింగిల్ డిజిట్ కూడా ఇవ్వరం టూ వ్యాఖ్యలు చేశారు. పార్టీని వీడి మోపిదేవి వెంకట రమణ వెళ్లిపోవడం బాధాకరమన్నారు. మోపిదేవి వెంకటరమణ విష యంలో ఎప్పుడూ తప్పు చేయలేదన్నారు. ఏరోజైనా మోపిదేవి వెంకటరమణకి మంచే చేశామని చెప్పుకొచ్చారు. తాను ఎమ్మెల్యే గా ఓడిపోయినా మంత్రి పదవి ఇచ్చామని తెలిపారు. మండలిని రద్దు చేయాలన్న ఆలోచన వచ్చినప్పుడు ఆయన పదవిపోకుండా అడిగిన వెంటనే రాజ్యసభకు పంపామన్నారు. ఒక మత్స్యకారుడి కి తొలిసారిగా రాజ్యసభ ఇచ్చిన ఘనత వైసీపీదన్నారు. ఇప్పుడు గణేష్‌కు మీ మద్దతు చాలా అవసరం.. కష్టాలు కొత్తేమీ కాదు.. రాజకీయాల్లో కష్టాలు శాశ్వతం కాదు. మా నాన్న ముఖ్యమం త్రి.. అయినా కష్టాలు వచ్చాయి. పెద్దవాళ్లంతా ఏకమయ్యారు, తప్పుడు కేసులు పెట్టారు. 16 నెలలు జైల్లో పెట్టారు, వేధించారు. అయినా ప్రజలు ముఖ్యమంత్రిగా ఆశీర్వదించలేదా? మంచివైపు దేవుడు తప్పకుండా ఉంటాడు అంటూ వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పేర్కొన్నారు.

## క్రీడారంగాన్ని నవీకరిస్తాం

### 6 నెలలకు ఒకసారి క్రీడా సంఘాలతో సమావేశం

### సంఘాల ప్రతినిధులతో మంత్రి రాంప్రసాద్‌రెడ్డి భేటీ



**అమరావతి, అక్టోబరు 10:** రాష్ట్రంలో క్రీడారంగాన్ని నవీక రించే ప్రయత్నాలు మొదలయ్యాయని క్రీడాశాఖ మంత్రి ఎం. రాంప్రసాద్‌రెడ్డి అన్నారు. గురువారం విజయవాడలోని ఎన్టీఆర్ జిల్లా కలెక్టరేట్ హాల్లో క్రీడా సంఘాలతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ క్రీడాకారు లకు సంఘాల నుంచి అందిస్తున్న సహకారం బాగుందని, పేద పిల్లలను మంచి ఆటగాళ్లుగా తీర్చిదిద్దాలని కోరారు. ప్రతి ఆరు నెలలకు ఒకసారి క్రీడా సంఘాల ప్రతినిధులతో సమావేశం నిర్వహిస్తామని తెలిపారు. బోగస్ సర్టిఫికెట్లను అరికట్టే బాధ్యత పూర్తిగా సంఘాలపైనే ఉందన్నారు. శాప్, క్రీడా సంఘాలు కలిసికట్టుగా పని చేయాలని మంత్రి పిలుపునిచ్చారు. విద్యాశాఖ అనుబంధంగా క్రీడలను అభివృద్ధి చేస్తామన్నారు. శాప్ పరిధిలో ఖర్చు పెట్టే ప్రతి రూపాయికి జవాబుదారీగా ఉంటామని, అన్ని నియోజకవర్గాల్లో గ్రామీణ స్థాయి నుంచి పట్టణ స్థాయి వరకూ క్రీడారంగాన్ని ప్రోత్సహించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. మంత్రి చెప్పారు. నియోజకవర్గం, జిల్లా స్థాయిలో క్రీడలకు శాప్ ఆర్థిక సహకారం అందించాలని క్రీడా సంఘాల ప్రతినిధులు కోరారు.



## చంద్రప్రభ వాహనంపై ఊరేగిన శ్రీవారు

**తిరుమల, అక్టోబర్ 10 (మనం న్యూస్) :** కలియుగ ప్రత్యక్షదైవం వేంక టేశ్వరస్వామి కొలువుదీరిన తిరుమల లో బ్రహ్మోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. గురువారం ఉదయం స్వామివారు మాడ వీధుల్లో సూర్యప్రభ వాహనంపై దర్శనం ఇవ్వగా రాత్రి చంద్రప్రభ వాహనంపై దర్శనమిచ్చారు. దర్బార్ కృష్ణ అలంకారంలో స్వామివారు మాడ వీధుల్లో ఊరేగారు. ఈ సందర్భంగా వాహనం ముందు భక్తజన బృందాలు చెక్కభజనలు, కోలాటాలతో స్వామివారిని కీర్తించగా మంగళవాయిద్యాల నడుమ స్వామివారి వాహనసేవ కోలాహలంగా జరిగింది. వాహన సేవలో టీటీడీ ఈవో జె.శ్యామల రావు దంపతులు, అదనపు ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరి, జెఈవోలు, అధికారులు, భక్తులు పాల్గొన్నారు. తిరుమలలో భక్తుల రద్దీ కొనసాగుతుంది. నిన్న స్వామివారిని 79,753 మంది భక్తులు దర్శించుకోగా 29,623 మంది తలనీలాలు సమర్పించుకున్నారు. భక్తుల మొక్కుల ద్వారా సమర్పించుకున్న కానుకలతో హుండీకి రూ. 3.48 కోట్లు ఆదాయం వచ్చిందని టీటీడీ అధికారులు వెల్లడించారు.

# ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థిగా అలుగుబెల్లి నర్సిరెడ్డి

- ప్రకటించిన టిఎస్ యుటిఎఫ్

**నల్లగొండ,అక్టోబర్ 10( మనం న్యూస్) :** టీఎస్ యుటిఎఫ్ నల్లగొండ జిల్లా కార్యాలయం జరిగిన విలేకరుల సమావేశంలో పాల్గొన్న టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు జంగయ్య ప్రధాన కార్యదర్శి చావ రవిల మాట్లాడుతూ ఉమ్మడి వరంగల్-ఖమ్మం-నల్లగొండ ఉపాధ్యాయ నియోజకవర్గానికి 2025 మార్చిలో జరగనున్న ఎన్నికల్లో ప్రస్తుత శాసనమండలి సభ్యుడు అలుగుబెల్లి నర్సిరెడ్డి ని మరోమారు నిలపాలని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్( టిఎస్ యుటిఎఫ్) రాష్ట్ర కమిటీ నిర్ణయించిందని తెలిపారు. నర్సిరెడ్డి గత ఐదున్నర సంవత్సరాలుగా శాసన మండలి సభ్యునిగా విద్యారంగం అభివృద్ధికి, ఉపాధ్యాయుల సంక్షేమం కోసం ప్రశంసనీయమైన కృషి చేశారు. వివిధ యాజమాన్యాల ఉపాధ్యాయులు, అధ్యాపకుల సమస్యలతో పాటు వివిధ వర్గాల ప్రజాసమస్యలను కౌన్సిల్ లో ప్రస్తావించి పరిష్కారానికి కృషి చేశారు. ఆయన సేవలకు గుర్తింపుగా మరొకమారు శాసన మండలి అభ్యర్థిగా అవకాశం ఇవ్వాలని రాష్ట్ర కమిటీ నిర్ణయించినట్లు తెలిపారు.ఈ సమావేశంలో ఎమ్మెల్సీ నర్సిరెడ్డి గారు మాట్లాడుతూ గత ఎమ్మెల్సీ ఎలక్షన్లో ఉపాధ్యాయ అధ్యాపక మిత్రులకు ఇచ్చిన హామీ మేరకు తను నిరంతరం ప్రభుత్వ విద్యను కాపాడడం కోసం, ఉపాధ్యాయుల మరియు అధ్యాపకుల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేశానని వారి సమస్యలను నిరంతరం శాసన మండలిలో ప్రస్తావించి పరిష్కారానికి కృషి చేశానని తెలిపారు. విద్యారంగంలో వివిధ స్థాయిలలో ఉన్న ప్రభుత్వ, మోడల్ పాఠశాలలు, గురుకులాలు, కేజీబీవి, కాంటాక్ట్ జూనియర్ లెక్చరర్ సమస్యలు పరిష్కారానికి తన వంతు కృషి చేశానని ఇకమందు కూడా ప్రభుత్వ విద్యారంగా లో ఉన్న ఉపాధ్యాయ, అధ్యాపక సమస్యల పరిష్కారం కోసం వారి వెంట నిలుస్తానని తెలిపారు.నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రభుత్వ జూనియర్ కళాశాల జూనియర్ లెక్చరర్స్ సంఘం, పాలిటెక్నిక్ కళాశాలల అధ్యాపక సంఘం, మోడల్ స్కూల్ సంఘం, 5 రకాల గురుకుల ఉపాధ్యాయ సంఘాలు మైనార్టీ వెల్ఫేర్, ట్రైబల్ వెల్ఫేర్, బిసి వెల్ఫేర్, సోషల్ వెల్ఫేర్, జనరల్ సొసైటీ తెలంగాణ ఆల్ యూనివర్సిటీస్ కాంట్రాక్ట్ టీచర్స్ అసోసియేషన్ స్టేట్ జనరల్ సెక్రటరీ డాక్టర్ శ్రీధర్ కుమార్ లోధ్ లు అలుగుబెల్లి నర్సిరెడ్డి గారికి అభ్యర్థిగా తమ సంపూర్ణ మద్దతును ప్రకటించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు రాములు, రాష్ట్ర కార్యదర్శిలు ఈ నాగమణి, రాజశేఖర్ రెడ్డి, మోడల్ స్కూల్ రాష్ట్ర కన్వీనర్ కొండయ్య, మైనార్టీ గురుకులాల రాష్ట్ర కన్వీనర్ రాంబాబు, బీసీ వెల్ఫేర్ సోషల్ వెల్ఫేర్ జనరల్ సొసైటీ గురుకుల జిల్లా బాధ్యులు, పాలిటెక్నిక్ కళాశాల సంఘం బాధ్యులు, టీఎస్ యుటిఎఫ్ నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి జిల్లాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.




# పిడుగుపాటుతో మహిళ మృతి

**అడవిదేవులపల్లి, అక్టోబర్ 10(మనం న్యూస్) :** పిడుగు పడి ఓ మహిళ మృతి చెందిన సంఘటన నల్గొండ జిల్లా అడవిదేవులపల్లి గ్రామ శివారులో చోటు చేసుకొన్నది. అడవిదేవులపల్లి ఎస్సై శేఖర్ తెలిపిన వివరాల ప్రకారం దామచర్ల మండల పరిధిలోని వీర్లపాలెం గ్రామానికి చెందిన పాతులోతు హనిమీ పిడుగు పడడంతో మృతి చెందారని తెలిపారు. వీర్లపాలెం గ్రామానికి చెందిన పాతులోతు హన్మి గురువారం ఉదయం మిగతా ఏడుగురు తో కలిసి అడవిదేవులపల్లి శివారులో గల మిరప తోటలో కలుపు తీయుటకు వెళ్లారని మధ్యాహ్నం ఒకటిన్నర సమయంలో వర్షం పడడంతో వేప చెట్టు కిందికి మిగతా కూలీలతో కలిసి వెళ్లారని అన్నారు.చెట్టు కింద కూర్చున్న సమయంలో భారీ శబ్దంతో చెట్టు పై పిడుగు పడడంతో పాతిలోతు హన్మీ అక్కడికక్కడే మృతి చెందారని మిగతా ముగ్గురు తేజావత్ సక్రియ, తేజవత్ కళావతి,పాతలోతు గూగ వీరు ముగ్గురు స్పృహ కోల్పోవడంతో మిగతా పక్కన ఉన్నవారు భయంతో కేకలు వేయడంతో పక్క పోలం వారువెంటనే వారి సంబంధికులకు సమాచారం ఇవ్వడంతో గ్రామస్తులతో కలిసి వెళ్లి స్పృహ కోల్పోయిన వారిని మృతురాలను మిర్యాలగూడ ఏరియా హాస్పిటల్ కు తరలించరాని అన్నారు. మృతురాలు పెద్ద కుమారుడు కృష్ణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు తెలిపారు.పోస్టుమార్టం నిమిత్తం శవాన్ని మిర్యాలగూడ ఏరియా హాస్పిటల్ కు



తరలించమని తెలిపారు.

# ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ కార్యక్రమం



**నాగార్జున సాగర్,అక్టోబరు10(మనం న్యూస్) :** నాగార్జునసాగర్ హిల్ కాలనీ మెయిన్ బజార్ యందు ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దేవి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఎనిమిదవ రోజు దుర్గాదేవిగా ముస్తాబైన అమ్మవారికినందికొండ మున్సిపల్ చైర్ పర్సన్ అన్నపూర్ణ, వైస్ చైర్పర్సన్ ఆదాసు నాగరాణి, 9వ వార్డు కౌన్సిలర్ రామకృష్ణ (ఆర్కే) పూజలు నిర్వహించారు , అనంతరం ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో ఈరోజు మహా అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నందికొండ మునిసిపల్ చైర్ పర్సన్ తిరుమల కొండ అన్నపూర్ణ, వైస్ చైర్పర్సన్ ఆదాసు నాగరాణి, 9వ వార్డు కౌన్సిలర్ ఈర్ల రామకృష్ణ (ఆర్కే) నాగార్జునసాగర్ టౌన్ ఇన్స్పెక్టర్ సంపత్ గౌడ్ పాల్గొని మహా అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు, ఈ కార్యక్రమంలో నందికొండ మున్సిపాలిటీ భక్తులు, దేవి మాత మాలదారులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారని ఫ్రెండ్స్ యూత్ సభ్యులు తెలిపారు,ఈ కార్యక్రమంలో ఆదాసు విక్రమ్,ఫ్రెండ్స్ యూత్ సభ్యులు పత్తి రాంబాబు, నీల సత్యనారాయణ ,మీరావాలి, వెంకటేశ్వర్లు,సిలారు, సర్వారెడ్డి, షేక్ ఖాసీం తేజ శివ పృథ్వి ప్రవీణ్ షేక్ నాగూరు,బాలాజీ,నాని ,సుధీర్ ,కార్తీక్ ,సాయి ,ప్రణయ్ అజీమ్,మార్కండేయులు, అభి ప్రసాద్ సురేష్ గణేష్ నవీన్, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ కనకదుర్గ దేవాలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలు

**ఆత్మకూర్(ఎం), అక్టోబర్ 10 (మనం న్యూస్) :** ఆత్మకూరు శ్రీ కనకదుర్గ దేవాలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఎనమిదవ రోజు శ్రీ దుర్గాభవాని అలంకరణతో భక్తులు పూజలు చేశారు. ఈ సందర్భంగా దేవాలయ నిర్మాణ దాతలు ఏనుగు సురేందర్ రెడ్డి సుగంధిని దంపతులు మాట్లాడుతూ పూర్వకాలంలో మా తాతలు నిర్మించిన దేవాలయం జీర్ణోద్ధరణ జరిగిందని అట్టి దేవాలయాన్ని పూర్తిస్థాయిలో నిర్మించి ప్రతిష్ట చేశామని, ఈ సంవత్సరములో ప్రథమంగా ఈ శరన్నవరాత్రి ఉత్సవాలను చేపట్టామని తెలిపారు. భక్తులు ఎక్కువ సంఖ్యలో పాల్గొని పూజలు చేస్తున్నారని తెలిపారు గ్రామం మధ్యలో నిర్మించిన ఈ దేవాలయానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పూజలు చేస్తున్నారని తెలిపారు. పూజలలో యాస కృష్ణారెడ్డి దంపతులు కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి, దంపతులు కోల లక్ష్మయ్య, దంపతులు ప్రతి కంఠం పూర్ణచందర్ రాజు, ఎలగందుల మహేష్, జక్క శివారెడ్డి, సోలిపురం పుల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు



**తిరుమలగిరి/జాజిరెడ్డి/నాగారం, అక్టోబర్10(మనం న్యూస్):** తుంగతుర్తి నియోజకవర్గంలోని అన్ని మండలంలు, గ్రామపంచాయతీలలో బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా మహిళలు వివిధ రకాల పూలతో బతుకమ్మను పేర్చి బతుకమ్మ సంబురాలు నిర్వహించారు.





# ఆయుధ పూజ నిర్వహించిన సీపీ ఆనంద్

**హైదరాబాద్, అక్టోబర్ 10:** దేవి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా గురువారం హైదరాబాద్ సిటీ పోలీస్ సీఏఆర్ హెడ్ క్వార్టర్స్‌లో నిర్వహించిన పూజ కార్యక్రమాలలో సీపీ సీవీ ఆనంద్ పాల్గొని ఆయుధ, వాహనాలకు పూజలు నిర్వహించారు. అనంతరం కార్ హెడ్ క్వార్టర్స్‌లో నూతనంగా నిర్మించిన పోలీస్ సబ్సిడరీ క్యాంటీన్ను ప్రారంభించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.. నవరాత్రి ఉత్సవాలను భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలన్నారు. ఆయుధ పూజ కార్యక్రమంలో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. దుర్గామాత ఆశీస్సులతో అందరు ఆయురారోగ్యాలతో ఉండాలని, ఎలాంటి ఒత్తిడికి లోను కాకుండా విధులు నిర్వహించాలని సిబ్బందిని, అధికారులను కోరుతూ సిటీ పోలీసులకు దసరా శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీపీలు రక్షిత కృష్ణమూర్తి, రాహుల్ హెగ్డే, స్నేహ మేర, శ్వేత, పాటిల్ కాంతిలాల్ తదితరులు పాల్గొన్నారు.



## కోలాట బృందానికి చీరల పంపిణీ



**ఆత్మకూర్(ఎం), అక్టోబర్ 10 (మనం న్యూస్) :** పల్లెపాడు గ్రామంలో బీర్లఫౌండేషన్ చైర్మన్ మరియు ఆలేరు ఎమ్మెల్యే సౌజన్యంతో పల్లెపాడు కోలాట బృందానికి చీరల పంపిణీ జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రె స్ పార్టీ మరియు సిపిఐ ప్రజా ప్రతిని ధులు, నాయకులు పెద్ద ఎత్తున పాల్గొ నడం జరిగింది.

## ఘనంగా బతుకమ్మ సంబరాలు



**ఆత్మకూర్ ఎస్,అక్టోబర్ 10 (మనం న్యూస్) :** మండల కేంద్రంలో పాటు మండలంలోని ఆయా గ్రామాలలో గురువారం సద్దుల బతుకమ్మను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రంగురంగుల పూలతో పేర్చిన బతుకమ్మను ఒకే చోట చేర్చి ఆటపాటలతో పెద్దలు పిల్లలు ఘనం గా నిర్వహించారు.

## కొండమల్లేపల్లిలో బతుకమ్మ సంబరాలు



**కొండ మల్లేపల్లి, అక్టోబర్ 10( మనం న్యూస్) :** కొండమల్లేపల్లి మం డలంలో ఎంపీడీవో బాల్ రాజు రెడ్డి గారి ఆధ్వర్యంలో మార్కెట్ యార్డులో బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించడం జరిగింది. బతుకమ్మ తెలంగాణకు సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక అని అందరూ ఘనంగా జరుపుకోవాలని చెప్పారు.ఈ కార్యక్ర మంలో ఏపియం శ్రీనివాస్, ఎపీఓ రామచంద్రం, పంచాయతీ సెక్రెటరీ దాక్యాయక్ ,గారు సిసి రమేష్ రవిలు, వి ఒ ఏ సంధ్య, సరిత, శారద, బాబు , యాదగిరి లు, అధ్యక్షురాలు మమత సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## మండల అధ్యక్షులుగా శ్రీనివాస్ గౌడ్




**వలిగొండ, అక్టోబర్ 10( మనం న్యూస్):** తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షులుగా మార గొని శ్రీనివాస్ గౌడ్‌ను రెండవసారి నియమించడం జరిగింది. ఈ సందర్భంగా మార గొని శ్రీనివాస్ గౌడ్ మా ట్లాడుతూ నా మీద నమ్మ కంతో రెండ వసారి మం డల అధ్యక్షు లుగా నియమించినందు కు రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీని వాస్, ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షులు సంగిశెట్టి క్రిస్టఫర్ కృతజ్ఞతలు తెలిపారు.

## చిన్నారిని ఆశీర్వదించిన చంద్రకళ

**చండూరు,అక్టోబర్ 10 (మనం న్యూస్) :** చండూర్ మున్సిపాలిటీ 8 వ వార్డ్ కి చెందిన దోటి చంద్రశేఖర్ కుమారుడు మోక్షిత్ మొదటి జన్మదిన వేడుకలో గురువారం పాల్గొని చిన్నారిని ఆశీర్వదించిన చండూర్ మున్సిపల్ చైర్ పర్సన్ తోకల చంద్రకళ వెంకన్న, వారితో,9 వార్డు అధ్యక్షులు భూతరాజు వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ దుర్గ మాత స్వరూపిణిగా మహిసశురమర్ధిని అమ్మ వారు



**అడవిదేవులపల్లి, అక్టోబర్ 10 (మనం న్యూస్) :** అడవి దేవులపల్లి మండల కేంద్రం మహిషాసూరమార్ధిని ఆలయం లోదేవీ శరన్నవ రాత్రులు (దసరా మహోత్సవములు) కన్నుల పండుగగా జరుగుతున్నాయి. దసరా మహోత్సవాల్లో భాగంగా గురువారం నాడు దుర్గమ్మ వారు శ్రీ దుర్గ మాత స్వరూపిణిగా మహిసశురమర్ధిని అమ్మ వారిగా భక్తులకు అపురూపలావణ్యంతో ప్రకాశిస్తూ భక్తులకు కన్నుల పండువ చేసింది. ఆలయ పూజారి వెల్లటూరి రామ్మోహన్ అమ్మ వారికీ ప్రత్యేక పూజలు చేసి విచ్చేసిన భక్తులకు తీర్ధ ప్రసాదాలు అందజేశారు.

## శ్రీ సాయి సేవా సంస్థాన్ ఆధ్వర్యంలో శ్రీ లక్ష్మీ గణపతి హోమం



**భువనగిరి, అక్టోబర్ 10 (మనం న్యూస్):** శ్రీ దేవి శర న్నవరాత్రోత్సవములలో భాగంగా గురువారం రైల్వే స్టేషన్ సమీపంలోని సాయిబాబా దేవాలయంలో శ్రీ సాయి సేవా సంస్థాన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అమ్మవారు 9వ రోజు దుర్గాదేవి అలంకరణలో భక్తులకు దర్శనం ఇచ్చింది. గుడి ఆవరణలో దేవీ నవరాత్రుల సందర్భంగా శ్రీ లక్ష్మి గణపతి హోమం అత్యంత భక్తి శ్రద్ధలతో అంగరంగ వైభవంగా నిర్వ హించడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీ సాయి సేవా సం స్థ కమిటీ సభ్యులు, వేద పండితులు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. అనంతరం అన్న ప్రసాద వితరణ చేయడం జరి గింది.

## ఎల్ఓసి చెక్కు అందజేసిన ఎమ్మెల్యే కుంభం



**బీబీనగర్, అక్టోబర్ 10 (మనం న్యూస్) :** మండలంలోని గుర్రాలదండి గ్రామానికి చెందిన కాటేపల్లి రాములమ్మకు ఇటీవల బ్రెయిన్ స్ట్రోక్ రావడంతో హైదరాబాదులోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. బాధితురాలు నిరుపేదరాలు కావడంతో స్థానిక కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. దీంతో ఎమ్మెల్యే స్పందించి వైద్య ఖర్చుల నిమిత్తం రెండు లక్షల 50 వేల రూపాయల చెక్కును గురువారం బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బానోత్ గోపీనాయక్, ధరావత్ గోపీనాయక్, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

## పిడిఎస్ బియ్యం పట్టివేత




**ఆత్మకూర్.ఎస్,అక్టోబర్ 10(మనం న్యూస్) :** మండలంలోని పాతర్లపహాడ్ క్రాస్ రోడ్ సమీపం లో శ్రీ లక్ష్మి మోడరన్ రైస్ మిల్‌లో విశ్వసనీయ సమాచారం మేరకు పోలీ సులు సోదాలు నిర్వహించారు. రైస్ మిల్లులో పెద్ద మొత్తం లో బియ్యం మరియు నూకలు కుప్పగా పోసి ఉన్నాయి. వా టిని పిడిఎస్ బియ్యం అని అనుమానంతో వెంటనే సూర్య పేట సివిల్ సప్లయ్ అధికారికి సమాచారం ఇవ్వగా డిటి నాగలక్ష్మి వారి సిబ్బంది వచ్చి పరిశీలన చేసి సుమారు 100 క్వింటాల నూకలు ,1 క్వింటా పీడీఎస్ రైస్ స్వాధీన పరుచు కుని పంచనామా చేసి టీఏ తో శాంపిల్ తీయించారు. ఇలా నిల్వ ఉన్న నూకలను గోడౌన్ కు తరలించారు . సివిల్ సప్ల య్ అధికారి డిటీ నాగలక్ష్మి పిర్యాదు మేరకు రైస్ మిల్లు యజమాని కాసం రమేష్ పై కేసు నమోదూ చేశామని ఎస్ఐ వై . సైదులు తెలిపారు. ఈ దాడి లో ఎస్బి కానిస్టేబుల్ కిరణ్, పోలిస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా సద్దుల బతుకమ్మ



**వేములపల్లి, అక్టోబర్ 10 (మనం న్యూస్) :** తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీకైనా బతుకమ్మ పండుగలో భాగంగాగురు వారం చివరి రోజైనా సద్దుల బతుకమ్మ వేడుక లను మహిళలు ఘనంగా జరుపుకున్నారు. ఉదయం నుంచి పలు రకాల పువ్వులను సేకరించి బతుకమ్మలను అందంగా అలంకరించి సాయంకాల సమయంలో గ్రామ కూడలికి చేరుకొని బతుకమ్మ ఆట పాటలతోఘనంగా సంబరాలు నిర్వహించారు. అనంతరం బతుకమ్మలను చెరువులలో వదిలి ఒకరికొకరు వాయినం ఇచ్చుకున్నారు.

## ఇంటిగ్రేటెడ్ పాఠశాల స్థలానికి శంకుస్థాపన



**తిరుమలగిరి,అక్టోబర్ 10(మనం న్యూస్) :** తిరుమలగిరి మండలంలోని తొండ గ్రామంలో శుక్రవా రం ఇంటిగ్రేటెడ్ పాఠశాల స్థలలో శంకుస్థాపన చేయను న్నారు.గురువారం అధికా రులు స్థలాన్ని పరిశీలించా రు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 19 ఎకరాలలో గురుకుల పాఠశాల కోసం స్థానిక శాసనసభ్యులు మందుల సామేలు భూమి పూజ చేయనున్నారని వారు తెలిపారు. ఈ పాఠశాలలో ఎస్సి ఎస్టి బీసీ మైనార్టీ దివ్యాంగులు ఈబిసి గురుకులాల కోసం నిర్మించనున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఈ ఈ సీతారామయ్య, డిప్యూటీ ఈ ఈ పద్మావతి, ఏఈ యుగంధర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వై. నరేష్, తొండ గ్రామం మాజీ శాతవాహనరావు, సుంకరి జనార్ధన్ పాల్గొన్నారు.

మనం



## పండగ పూట కొండెక్కిన నిత్యవసర ధరలు..

- భారీగా పెరిగిన వంట నూనెల ధరలు



**కరకగూడెం, అక్టోబర్ 10(మనం న్యూస్):** దసరా పండగ వస్తూ ఉండడంతో తో నిత్యవసర వస్తువుల ధరలతో పాటు కూరగాయల ధరలు ఆకుకూరలు ధరలు చికెన్ మటన్ ధరలు విపరీతంగా పెరగడంతో పాటు. బట్టల ధరలు కూడా విపరీతంగా పెరిగాయి. పేద మధ్యతరగతి ప్రజలు పండుగ చేసుకోవాలంటే ప్రస్తుతం ఇబ్బందిగానే మారింది. రోజురోజుకు ధర లు పెరుగుతూ ఉండడంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు.దసరా పం డుగకు 20 రోజుల ముందుగానే ప్రజలపై ధరల పెరుగుదల ప్రభావం పడింది. అన్ని రకాల వస్తువులు ధరలు ఒకసారిగా పెరిగిపోయాయి. ప్రస్తుతం దసరాలో సాధారణంగా ఎవరైనా ఎక్కువగానే వంటనూనె ఉపయోగిస్తారు. ఎందుకంటే పిండి వంటలు అధికంగా చేసే అవకాశం ఉంటుంది. కాబట్టి అధికంగా ఉపయోగిస్తారు ప్యాకెట్ కు ఒక కిలో 150 వరకు ఉన్నది. సామ్ ఆయిల్ లీటర్ కు 140 నుండి 150 వరకు ధర పలుకుతూ ఉన్నది. చెప్పా ల్సిన అవసరం లేకుండా ధరలు పెరిగాయి. పేద మధ్య తరగతి ప్రజలు కూ డా తప్పనిసరిగా దసరా పండుగ ముందు పిండి పదార్థాలు తయారు చేసుకుంటారు. ధరలు విపరీతంగా పెరగడంతో తమ ఇండ్లలో వారు ఆందోళనకు గురవుతున్నారు. కేంద్ర ప్రభుత్వం నూనె ధరలపై ఎక్సైజ్ సుంకం 12 నుండి 82 శాతానికి పెంచడంతో ధరలు ఒకసారిగా పెరిగాయి..ఏ కూర చేయాలన్న పిండి వంటలు చేయాలన్న నూనె తప్పనిసరిగా వాడాల్సి ఉంది..ప్రస్తుతం దసరా పండుగ సీజన్లో చికెన్ మటన్ ధరలు కూడా విపరీతం గా పెరిగాయి బాయిలర్ చికెన్ కిలో స్కిన్ తో అయితే 165 రూపాయలు ఉన్నది. స్కిల్ లెస్ చికెన్ కిలో అయితే 195 రూపాయలు ఉన్నది బాయిలర్ కోడి ఒక కిలో 180 రూపాయలు ఉన్నది నాటుకోడి కిలో 400 రూపాయ ల నుండి 600 రూపాయల వరకు ప్రస్తుతం ఉన్నది. మటన్ ధరలు కూడా విపరీతంగా పెరిగాయి కిలో మటన్ 800 రూపాయల వరకు ఉన్నది తల కాయ కూర కిలో 600, బోటి 850 రూపాయలు ప్రస్తుతం ఉన్నది. ప్రస్తుతం చికెన్ మటన్ అధికంగా కొనాలన్నా కూడా ఇబ్బంది పడాల్సిన పరిస్థితి ఏర్పడింది పండుగ నాటికి చికెన్ మటన్ ధరలు ఇంకా పెరిగే అవకాశం ఉందని తెలుస్తోంది.

### కొండెక్కిన కూరగాయల ధరలు

కూరగాయల ధరలు కూడా విపరీతంగా ప్రస్తుతం పెరి గాయి టమాటాలు కిలో 100 రూపాయలు ఆలుగడ్డలు కిలో 60 రూపాయలు బెండకాయ కిలో 40 రూపాయలు, పచ్చిమిర్చి కిలో 6 రూపాయలు చిక్కుడుకాయ కిలో 80 రూపాయలు, క్యారెట్ కిలో 70 రూపాయలు, బీట్రూట్ కిలో 80 రూపాయలు, దోస కిలో 50 రూపాయలు కాకరకాయ కిలో 50 రూపాయలు చానుగడ్డ కిలో 60 రూపాయలు ఉంది. ప్రస్తుతం ఉల్లిగడ్డల ధరలు కూడా విపరీతంగా ఉన్నాయి. తెల్ల ఉల్లిగడ్డ కిలో 60 రూపాయలు ఎర్ర ఉల్లి గడ్డ కిలో 50 రూపాయల్లో వరకు ఉన్నది. వీటితోపాటు అన్ని రకాల పప్పు ల ధరలు 20 రూపాయలు వరకు పెరిగాయి. దీంతో ఈ సంవత్సరం దస రా పండుగ చేసుకునేది ఎలా అంటూ ప్రజలు ఆందోళన చెందుతున్నారు. నిత్యవసర వస్తువుల ధరలు పెరిగి ప్రజలు ఇబ్బందులు పడుతుంటే కూరగా యల ధరలు కూడా భారీగా పెరిగిపోయాయి ఏది కొనాలన్న ఒకటిరెండుసార్లు ఆలోచించాల్సి వస్తుందని జనం అంటున్నారు ఇటీవల కురిసిన భారీ వర్షాలకు కూరగాయల తోటలు దెబ్బ తినడం దళారులు వ్యాపారులు కుమ్మక్కు

### బట్టలకు పెరిగిన డిమాండ్- పెరిగిన ధరలు..

పేదవారు అయినా ఉన్నవారైనా దసరా పండుగకు తప్పనిసరిగా కొత్తజట్టలు కొంటారు.... సంవత్సరానికి ఒకసారి వచ్చే పండుగ కాబట్టి తప్పనిసరిగా ఎవరైనా కొత్త బట్టలు కొని ఆనంద పడతారు దీంతో ఈ సంవత్సరం కూడా బట్టల ధరలు విపరీతంగా పెరిగాయి రెడీమేడ్ వస్తువులు బట్టల ధరలకు రెక్కలు వచ్చాయి మామూలుగా పాయింట్ షర్టు మగవారి వి కొనాలంటే 1500 రూపాయల నుండి 2000 రూపాయలకు ఖర్చు అవుతుంది. మంచి వి నాణ్యమైనవి బట్టలు కొనాలంటే ఒక జతకు 5000 నుండి6000 వరకు ఖర్చవుతుంది టైలర్ వద్ద బట్టలు కుట్టించాలి అంటే ఒక జతకు 1000 వరకు తీసుకుంటు న్నారు. దీంతో పేద ప్రజలు కొత్త బట్టలు కొనాలి అంటేనే ఆలోచిం చాల్సిన పరిస్థితి ఏర్పడింది.

## దివ్యాంగులకు సహాయ ఉపకరణాలు ఎంపిక శిబిరం విజయవంతం



**భద్రాచలం, అక్టోబర్ 10 (మనం న్యూస్ ):** జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఆదేశాల ప్రకారం జిల్లా సంక్షేమ శాఖ అధికారి ఆధ్వర్యంలో అర్టిఫిషియల్ లింబ్ మాన్యుఫ్యాక్చరింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా వారి సహకారంతో జిల్లా నందు నాలుగు రోజుల దివ్యాంగులకు సహాయ ఉపకరణాలు ఎంపిక కార్యక్రమంలో భాగంగా గురువారం మండల పరిషత్ కార్యాలయము- భద్రాచలం నందు దివ్యాంగుల సహాయ ఉపకరణాల ఎంపిక శిబిరము నిర్వహించడం జరిగింది. ఈ శిబిరంలో 126 మంది దివ్యాంగులను బ్యాటరీ ట్రైసైకిల్స్, ట్రైసైకిల్స్, వీల్ చైర్స్, వినికిడి యంత్రాలు, అంధుల చేతికర్రలు మరియు కృత్రిమ అవయవాలు, చంకకర్రలు కొరకు ఎంపిక చేయడం జరిగింది. ఈ సహాయ ఉపకరణాలు అలింకో నుండి అందిన వెంటనే పంపిణీ చేయబడును. నేటి ఎంపిక శిబిరానికి హాజరు కాలేని వారు రేపు ఐ.డి.ఓ.సి.కార్యాలయం పాల్వంచ నందు జరిగే దివ్యాంగుల ఎంపిక శిబిరానికి హాజరు కావొచ్చును. ఈ కార్యక్రమంలో యం.పి.డి.ఓ. ఈ.ఓ. శ్రీనివాస్, సీ.డి.పి.ఓ. నవ్య శ్రీ, అలింకో సిబ్బంది రష్మి రంజాన్ శెట్టి, అభిషేక్ ద్వివేది, సూపర్వైజర్స్ సౌమ్య, అనసూర్య, రాజేశ్వరి, వర ప్రసాద్, నరేష్, ప్రవీణ్, అంగన్వాడి టీచర్లు, దివ్యాంగులు పాల్గొన్నారు.

# యథేచ్ఛగా మట్టి తవ్వకాలు...

- గోపాలగిరిలో అక్రమ మట్టి తరలింపు...
- అనుమతి లేకుండా తవ్వకాలు..
- లక్షలు కూడపెట్టుకుంటున్న అక్రమార్కులు..





**తొర్రూరు, అక్టోబర్ 10 (మనం న్యూస్) :** మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మండలంలో మట్టి తవ్వకాలు యథేచ్ఛగా కొనసాగుతున్నాయి. సంబంధిత అధికారులు ముడుపులు తీసుకొని నచ్చిన చోట తోసినంత తరలించుకునే అవకాశం కల్పిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. నూతన భవనాల నిర్వాహకులకు మట్టి కొరత ఉన్నందున, డబ్బులు చేత పట్టుకొని సారవంతమైన మొరేం మట్టి కోసం అన్వేషిస్తున్నారు. ప్రభుత్వ భూమి ఎక్కడ కనిపిస్తే అక్కడే మట్టి వేట మొదలైంది. ఈ దందా ఎక్కువగా పల్లెల్లో జోరుగా సాగుతుంది. దీని ద్వారా ప్రభుత్వానికి ఒక రూపాయి ఆదాయం రాదు. అలాగని ఉచితంగా ఇచ్చేది కాదు.అక్రమార్కులు నిర్వాహకులు చేతులు కలిపి ఇష్ట రాజ్యాంగ చెరువులు కుంటలు, ప్రభుత్వ భూములు,మట్టిని తవ్వి లక్షల్లో సొమ్ము చేసుకుంటున్నారు. దీంతో ప్రకృతి సంపద హరించుకుపోతుంది. తొర్రూరు మండలం, గోపాలగిరి గ్రామంలోని లవాన్ పట్ట భూమిలో నుండి జెసిబితో అక్రమ మోరెం మట్టి తవ్వకాలు జరిపి వ్యాపారులకు ఒక్క ట్రిప్ 1000 రూపాయలకు అమ్ముకొని సొమ్ముచేసుకుంటున్నారు. ఈ విధంగా అనుమతులు లేకుండా అక్రమ మొరేం మట్టి తవ్వకాలు జరుపుకుంటూ లక్షలు కూడా పెటుకుంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి వెంటనే అక్రమ మరేం మట్టి తవ్వకాలు జరిపిన జెసిబి మరియు ట్రాక్టర్ల పై కఠిన చర్యలు తీసుకొని ప్రభుత్వ సంపాదన కాపడవలసిన స్థానిక ప్రజలు కోరుతున్నారు.

### అనుమతి లేకుండా తవ్వకాలు...

గ్రామీణ ప్రాంత చెరువులో మట్టిని తవ్వుకోవాలంటే మైనింగ్ శాఖ అధికారుల అనుమతి తప్పనిసరి. మైనింగ్ శాఖ అనుమతి ఇచ్చే ముందు రెవెన్యూ శాఖ అధికారులతో క్షేత్రస్థాయిలో విచారించి అనుమతులు ఇవ్వాలి. క్యూబిక్ మీటర్కు నిర్దేశించిన ధర చెల్లించి మైనింగ్ శాఖ అనుమతి పొందాలి. తొర్రూరు మండలం గోపాలగిరి గ్రామంలో ధర్మరపు యాకయ్య అసైన్డ్ భూమిలో ఎటువంటి అనుమతులు లేకుండా లవన్ పట్టా భూములో అక్రమ మట్టి తవ్వకాలు జరుపుకుంటూ ఒక్కొక్క ట్రిప్పు 1000 కమ్ముకొని అక్రమార్కులు సొమ్ము చేసుకుంటున్నారు. ఒక జెసిబి సహాయంతో సుమారుగా 20 ట్రాక్టర్లతో అక్రమ మొరం తవ్వకాలు జరుపుతూ.. చర్లపాలెం నుండి తొర్రూరుకు రవాణా చేస్తూ లక్షలు కూడా పెట్టుకుంటున్నారు.అయితే కొంతమంది పేరు మోసిన రాజకీయ నాయకుల అండతోనే తవ్వకాలు చేపడుతున్నారని విమర్శలు ఉన్నాయి. రెవెన్యూ అధికారులు సైతం చూసి చూడనట్లుగా వ్యవహరించడంతో అక్రమంగా మట్టి తవ్వకాలు జరుగుతున్నాయని చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

### కఠిన చర్యలు తీసుకుంటాం..

తొర్రూర్ మండలం గోపాలగిరి గ్రామంలో అక్రమ మొరం తవ్వకాలు జరుపుతున్నారని మా దృష్టికి రావడం జరిగింది అట్టి మోరం తవ్వకాలు జరిపిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం... అదేవిధంగా ప్రభుత్వ భూమి అయిన పట్టా భూమి అయినా మట్టి తవ్వకాలు జరిపేటప్పుడు కచ్చితంగా రెవెన్యూ అధికారుల అనుమతులు తీసుకోవాల్సి ఉంటుంది. కానీ అనుమతులు తీసుకొని వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తహశీల్దార్ తెలిపారు.

## రాష్ట్ర స్థాయి డ్యూటీ మీట్ పోటీల్లో మరిన్ని పతకాలు సాధించాలి



- జిల్లా ఎస్పీ రోహిత్ రాజు
- జోనల్ స్థాయి పోలీస్ డ్యూటీ మీట్లో పతకాలు సాధించిన పోలీసులకు సిబ్బందికి ఎస్పీ అభినందన

**భద్రాద్రి కొత్తగూడెం, అక్టోబర్ 10 (మనంప్రతినిధి) :** పోలీస్ డ్యూటీ మీట్లో భాగంగా ఈ నెల 3,4 తారీఖుల్లో జోనల్ స్థాయి పోటీలు వరంగల్లో నిర్వహించారు. భద్రాద్రి జోన్లో ఉన్న నాలుగు జిల్లాలు వరంగల్, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, మహబూబబాద్ జిల్లాల నుండి వివిధ విభాగాలలో పోటీలకు పోలీస్ అధికారులు మరియు సిబ్బంది హాజరయ్యారు. ఈ పోటీల్లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా 22 పతకాలు సాధించి జోనల్ స్థాయిలో రెండవ స్థానంలో నిలిచింది. 07 బంగారు పతకాలు, 07 వెండి పతకాలు మరియు 08 కాంస్య పతకాలు సాధించి జిల్లాకు చెందిన పోలీసు అధికారులు మరియు సిబ్బంది జిల్లాను రెండో స్థానంలో నిలిచే విధంగా కృషి చేశారు. ఈ నెల 8వ తేదీన పోటీలకు సంభందించి ఫలితాలను విడుదల చేసి విజయం సాధించిన అధికారులు మరియు సిబ్బందికి వరంగల్ సీపీ అంబర్ కిషోర్ ఝా ఈవెంట్లలో సాధించిన విజేతలకు మెడల్స్ అందజేశారు. జోనల్ స్థాయి పోటీల్లో పతకాలు సాధించిన అధికారులు మరియు సిబ్బందిని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు గురువారం ఎస్పీ కార్యాలయంలో ప్రత్యేకంగా అభినందించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, పోలీస్ శాఖలో నిర్వహించే విధులు పట్ల తమ సామర్థ్యాన్ని పెంచుకునేందుకు మరియు తమ ప్రతిభను చూపేందుకు ప్రతి యేటా జోనల్ స్థాయి రాష్ట్రస్థాయి మరియు జాతీయ స్థాయి పోలీస్ డ్యూటీ మీట్ పోటీలను నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు తెలిపారు. ఈ నెల 13వ తేదీ నుండి హైదరాబాదులో జరగబోయే రాష్ట్ర స్థాయి డ్యూటీ మీట్ పోటీల్లో కూడా అత్యుత్తమ ప్రతిభను కనబరిచి జిల్లాకు ఎక్కువ పతకాలు సాధించేలా కృషి చేయాలని సూచించారు. వీరందరికీ ప్రోత్సాహం అందించి ఈ పోటీలకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నుండి నోడల్ అధికారిగా వ్యవహరించిన డిసిఆర్బి డిఎస్పి మల్లయ్యస్వామి మరియు కో-ఆర్డినేటర్స్ గా వ్యవహరించిన క్లూస్ టీమ్ ఇన్స్పెక్టర్ అశోక్ కుమార్, ఐటి కోర్ ఇన్స్పెక్టర్ నాగరాజు రెడ్డి, అశ్వాపురం ఇన్స్పెక్టర్ అశోక్ రెడ్డి లను కూడా ప్రత్యేకంగా ఎస్పీ అభినందించారు.

### జోనల్ స్థాయి పోటీల్లో పథకాలు సాధించిన అధికారులు

అశ్వారావుపేట సీఐ టి. కరుణాకర్ (రెండు గోల్డ్,ఒక సిల్వర్, ఒక కాం స్యం) కొత్తగూడెం 1వ టౌన్ సీఐ ఎం.కరుణాకర్ (ఒక గోల్డ్, ఒక సిల్వర్) కొత్తగూడెం 2 వ టౌన్ ఇన్స్పెక్టర్ టి.రమేష్ (ఒక సిల్వర్,ఒక కాంస్యం) జూలూరుపాడు ఎస్సై రాణాప్రతాప్ (ఒక గోల్డ్) చంద్రుగొండ ఎస్సై జి.స్వప్న (రెండు సిల్వర్), ఇల్లందు ఎస్సై పి.నాగుల్ మీరా (ఒక వెండి) డి.శ్రీనివాస్,పిఆర్ఓ ఎస్పీ కార్యాలయం (రెండు సిల్వర్) ఎస్కె. హుస్సేన్, పిసి ఎక్స్ప్లోజివ్ డాగ్ హ్యాండ్లర్ (ఒక గోల్డ్) టి.వెంకటేష్, పిసి ,నార్కోటిక్స్ డాగ్ హ్యాండ్లర్ (ఒక గోల్డ్) ఎం.మహేష్, ,ట్రాకర్ డాగ్ హ్యాండ్లర్ (ఒక గోల్డ్) జి. నరేష్ పిసి బి డి టీం (రెండు కాంస్యం) ఆర్.ప్రశాంత్ పిసి బి డి టీం (ఒక కాంస్యం) ఎం.బాబురావు పిసి బి డి టీం (ఒక కాంస్యం) కే.నరేందర్ వీడియోగ్రఫీ పిసి కొత్తగూడెం ట్రాఫిక్ పిఎస్ (ఒక కాంస్యం) సాధించారు.

## రోడ్డు, డ్రైన్ నిర్మాణ పనులు నాణ్యతతో పూర్తి చేయాలి

- రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు
- రఘునాథపాలెం మండలంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన



**రఘునాథపాలెం, అక్టోబర్ 10(మనం న్యూస్):** గ్రామాలలో చేపట్టిన రోడ్డు, డ్రైన్ నిర్మాణ పనులు నాణ్యతతో త్వరగా పూర్తి చేయాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర రావు అధికారులను ఆదేశించారు. గురువారం మంత్రి, అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్ తో కలిసి రఘునాథపాలెం మండలంలో పలు గ్రామాలలో పర్యటించి అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. రఘునాథపాలెం మండలంలో మంత్రి పర్యటించి ఎం.జి.ఎన్.ఆర్.ఈ.జి.ఎస్. నిధులు అంచనా విలువ రూ. 51.50 లక్షలతో వి.వి. పాలెంలో చేపట్టిన అంతర్గత (14) సి.సి. రోడ్డు నిర్మాణ పనులకు, రూ. 68 లక్షలతో చింతగుర్తి గ్రామంలో చేపట్టిన (13 ) సి.సి. రోడ్డు, డ్రైన్ నిర్మాణ పనులకు, రూ. 45 లక్షల 50 వేలతో గణేశ్వరంలో చేపట్టిన (24) సి.సి. రోడ్డు, డ్రైన్ నిర్మాణ పనులకు, రూ. 12 లక్షలతో చెరువు కొమ్ము తండాలో చేపట్టిన (5) సి.సి. రోడ్డు నిర్మాణ పనులకు, రూ. 20 లక్షలతో వేపకుంట్లలో చేపట్టిన (3 ) సి.సి. రోడ్డు, డ్రైన్ నిర్మాణ పనులకు శంఖుస్థాపనలు చేసారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ వివిపాలేం గ్రామంలో ఐడిసి కార్పోరేషన్ క్రింద ప్రాజెక్టు లో ట్రాన్స్ ఫార్మర్ త్వరితగతిన ఏర్పాటు చేయాలని సూచించారు. మిషన్ భగీరథ త్రాగు నీటి సరఫరా సమస్యల వివరాలను తెలుసుకున్న మంత్రి వాటి పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు పలు సూచనలు చేశారు. చింతగుర్తి గ్రామంలో ఉన్న విద్యుత్ సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని, అవసరమైన మేర విద్యుత్ స్తంభాలకు ప్రతిపాదనలు సమర్పించాలని మంత్రి విద్యుత్ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ ను ఆదేశించారు. గ్రామంలో నూతన ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలని రెవెన్యూ అధికారులకు సూచించారు. చెరువులకు సర్వే నిర్వహించి ఆక్రమణలకు గురికాకుండా ట్రెంచ్ ఏర్పాటు చేయాలని, చెరువు కొమ్ము గ్రామంలో పాత పైప్ లైన్ కు మరమ్మతు చేయించాలని సంబంధిత అధికారులను మంత్రి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## వరద బాధితులకు నష్ట పరిహారం ఇప్పించడంలో విఫలం



**ఖమ్మం, అక్టోబర్ 10(మనం న్యూస్):** జిల్లాలో ఉన్న ముగ్గురు మంత్రులు శంకుస్థాపనలకు ఇచ్చే ప్రాముఖ్యత వరదల్లో నష్టపోయిన ప్రజలకి నష్ట పరిహారం ఇప్పించుటలో చొరవ చూపించడం లేదని సిపిఎం ఆధ్వర్యంలో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో పలువురు వక్తలు పేర్కొన్నారు. ఖమ్మం నగరంలో గురువారం ఖమ్మం 3 టౌన్ ప్రాంతం ఎమ్మెస్సార్ ఫంక్షన్ హాల్లో వరదల్లో నష్టపోయిన వారికి నష్టపరిహారం చెల్లించాలని, బాధితులకు ప్రభుత్వం నుండి నష్ట పరిహారం చాలా మందికి బ్యాంకులలో ఇంకా డబ్బులు పడని వారికి వెంటనే వారి ఖాతాలో డబ్బులు జమ చేయాలని సిపిఎం 3 టౌన్ కమిటి ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ రౌండ్ టేబుల్లో సిపిఎం, సిపిఐ, సిపిఐ (ఎం.ఎల్) మాస్ లైన్, టిఆర్ఎస్ జిల్లా నాయకులు పాల్గొన్నారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశానికి సిపిఎం రాష్ట్ర కమిటి సభ్యులు యర్రా శ్రీకాంత్ అధ్యక్షత వహించారు. రౌండ్ టేబుల్ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, టీఆర్ఎస్ జిల్లా నాయకులు ఆర్జెసి కృష్ణ, సిపిఐ(ఎం.ఎల్) మాస్ లైన్ జిల్లా కార్యదర్శి గోకినపల్లి వెంకటేశ్వరరావు, సిపిఐ జిల్లా నాయకులు నూనె శశిధర్ మాట్లాడుతూ జిల్లా ప్రజలు కాంగ్రెస్ పార్టీ మీద ఎంతో నమ్మకంతో గెలిపిస్తే కాంగ్రెస్ నాయకులు, మంత్రులు ప్రజలను పట్టించుకునే స్థితి లేదని విమర్శించారు. వరదల్లో నష్టపోయిన వారికి నష్ట పరిహారం రు.16,500/బూకే పరిమితం చేసి కొంత మందికే డబ్బులు బ్యాంకుల్లో జమ చేశారు. మిగిలిన వారికి ఇంకా బ్యాంకుల్లో జమ కాలేదన్నారు. నష్ట పరిహారం జమ కానివాళ్ళు మున్సిపల్ అధికారులు దగ్గరికి పోయి నష్ట పరిహారం చెల్లించాలని బాధితులు అడిగినా, మున్సిపల్ అధికారులు పట్టించుకునే స్థితి లేదన్నారు. అందుకోసం దీనికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున ప్రజలు ఈ నెల 16వ తారీఖున ఎమ్మార్వో కార్యాలయం వద్ద జరిగే ధర్నాలో పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని, అట్లాగే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నష్టపరిహారం పెంచాలని జరిగే ధర్నాలో పాల్గొనాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు వై.విక్రమ్, యర్రా శ్రీనివాసరావు, ఎం.ఎల్.మాస్ లైన్ నాయకురాలు ఝాన్సీ, సిపిఐ నాయకులు వీరభద్రం, కార్పోరేటర్లు ఎల్లంపల్లి వెంకటరావు, రుద్రగాని ఉపేందర్, తోట ఉపేందర్, ప్రసన్న, మాటేటి నాగేశ్వరరావు, సిపిఎం 3 కార్యదర్శి భూక్యా శ్రీనివాసరావు, వజినేపల్లి శ్రీనివాసరావు, ఎస్.కే.బాబు, రంగు హనుమంతాచారి, మహిళా సంఘం నాయకురాలు అమీనా, రాజు, సిపిఎం జిల్లా నాయకులు నవీన్ రెడ్డి, సుదర్శన్, రబ్బాని, పాపారావు తదితరులు పాల్గొన్నారు.

## పవర్ ప్లాంట్ ప్రారంభోత్సవానికి భారీ ఏర్పాట్లు

**అశ్వారావుపేట అక్టోబర్ 10 (మనం న్యూస్) :** ఈ నెల 12 వ తేదిన శనివారం అశ్వారావుపేట పామాయిల్ ఫ్యాకటరీ లో పవర్ ప్లాంట్ ప్రారంభోత్సవ కార్యక్రమ ఏర్పాట్లను గురువారం జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాటాడుతూ,గంటకు 31 టన్నులతో 2.5 మెగావాట్ల సామర్థ్యంతో అశ్వారావుపేట పామాయిల్ ఫ్యాక్టరీలో నిర్మించినటువంటి పవర్ ప్లాంట్ పండుగ రోజున రాష్ట్ర వ్యవసాయ, సహకార మరియు చేనేత శాఖామంత్రి తుమ్మల నాగేశ్వరరావు చేతుల మీదుగా ప్రారంభోత్సవం జరుగుతుందని తెలిపారు. ఆయిల్ ఫెడ్ టీమ్, జిల్లా యంత్రాంగ పూర్తి సహాయ సహకారాలతో పెద్ద ఎత్తున ప్రారంభోత్సవ కార్యక్రమం ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. రైతులందరూ పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొనాలని అన్నారు. ఈ పవర్ ప్లాంట్ ప్రారంభించడం ద్వారా ఆయిల్ ఫ్యాక్టరీని ఇంకా విస్తరింప చేసే అవకాశం ఉందన్నారు. భవిష్యత్తులో జిల్లాలో ఇంకా పెద్ద ఎత్తున పామాయిల్ సాగు తో ముందుకు సాగడానికి ఈ పవర్ ప్లాంట్ ఎంతగానో ఉపయోగపడుతుందని ఆయన అన్నారు. దసరా పండగ రోజున ఈ పవర్ ప్లాంట్ ను ప్రారంభించడం మా అదృష్టంగా భావిస్తున్నామని, జిల్లాలోని రైతులందరూ ఈ దసరా పండుగ మా అందరితో కలిసి జరుపుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యాన శాఖ ఇంచార్జ్ అధికారి కే కిషోర్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి బాబురావు, వ్యవసాయ కళాశాల ప్రిన్సిపల్ హేమంత్ కుమార్, ఆయిల్ ఫ్యాక్టరీ మేనేజర్ బాలకృష్ణ, ఆయిల్ ఫెడ్ టీమ్ సభ్యులు మరియు రైతులు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఫెర్టిలైజర్ అసోసియేషన్ మండల అధ్యక్షుడిగా లింగాల ఉమేష్ ఎన్నిక

**గార్ల, అక్టోబర్ 10 (మనం న్యూస్):** గార్ల మండల ఫెర్టిలైజర్ పెస్టిసైడ్ మరియు సీడ్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా పోచారం గ్రామానికి చెందిన లింగాల ఉమేష్ ను సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గురువారం స్థానిక వర్తక సంఘంలో ఎరువుల వ్యాపారస్తుల సమావేశం ఏర్పాటు చేసుకొని నూతన కమిటీనీ ఎన్నుకున్నారు.ఫెర్టిలైజర్ పెస్టిసైడ్ మరియు సీడ్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా లింగాల ఉమేష్, ప్రధాన కార్యదర్శిగా దార్న వీరన్న, కోశాధికారిగా గట్టు నరేందర్ నీ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా ఉమేష్ మాట్లాడుతూ పంటలు సమృద్ధిగా పండాలని , రైతన్నలు సుఖ సంతోషాలతో ఉండాలని ఆ భగవంతుడిని కోరుకున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో పుల్లకండం విద్యాసాగర్, మనోజ్ కుమార్, పునెం శ్రీనివాస్, సురేష్, తిరుపతి రావు, లింగాల భాస్కర్, మాలోత్ రమేష్, తదితరులు పాల్గొన్నారు.

మనం

Follow : @Manamnews



# గునుగు లేదు.. తంగేడు లేదు

- కనుమరుగవుతున్న గునుగు తంగేడు పువ్వులు
- మార్కెట్లో దొరికినా ఆకాశాన్నంటుతున్న ధరలు
- కిటకిటలాడిన మార్కెట్లు
- మార్కెట్లతో పాటు రోడ్ల వెంటనే కొనసాగిన వ్యాపారం.. బంతి కిలోకు రూ.150, చామంతి కిలో రూ.400 పైనే
- డిమాండ్‌కు సరిపడా లేని పూల దిగుబడి.. సద్దుల బతుకమ్మ నాడు ఆడపడుచుల కష్టాలు

**మహా ముత్తారం,అక్టోబర్ 10 (మనం న్యూస్) :** తెలంగాణ బతుకమ్మ పండుగ వచ్చిందంటే మహిళ సంబరం అంతా ఇంత కాదు. ఈసారి ఎలాగైనా అందరినీ మెప్పించేలా బతుకమ్మను తయారు చేయాలని ముందు నుంచే ప్లాన్ వేసుకుంటారు. ఈసారి వారి ప్లాన్ కు తగ్గ బతుకమ్మను తయారు చేద్దామంటే మార్కెట్లో పూల ధరలు అమాంతం పెంచేశారు. గల్లే గల్లీలో గ్రూపులుగా విడిపోయి బతుకమ్మలను ఆడుతున్న వారి సంఖ్య రోజురోజుకు పెరుగుతూ ఉండడంతో పాటు అదేవిధంగా పోటాపోటీగా బతుకమ్మలను అలంకరిస్తుండడంతో పూలకు డిమాండ్ పెరిగింది. అయితే ఈసారి తంగేడు, గునుగు పూలతో పాటు ఇతర పూల కొరత కూడా ఏర్పడడంతో పక్కా రాష్ట్రాలనుంచి తెచ్చి వ్యాపారులు విక్రయిస్తున్నారు. ధరలు కూడా భారీగా పలుకుతుండడంతో ఇంత ఎక్కువగా ధరలు పెట్టి బతుకమ్మలకు పూలను కొనలేక సామాన్య, మధ్యతరగతి కుటుంబాల మహిళలు నిరాశకు గురవుతున్నారు సద్దుల బతుకమ్మ సంబరాలను పెద్ద ఎత్తున నిర్వహిస్తుండడం కూడా ధరల పెరుగుదలకు కారణమని వ్యాపారులు పేర్కొంటున్నారు. ఇదిలా ఉండగా పూలకు మంచి ధరలు పలకడంతో స్థానిక రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.



### గునుగు పువ్వు కొరత..

బతుకమ్మ పండుగ వచ్చిందంటే అందరి చూపు మళ్లేది ఒక పువ్వు మీదికే.. తెల్లగా పిండి ఆరబోసినట్లు బిళ్ళన్నీ పరుచుకొని తెలంగాణలో ఎక్కడ చూసినా పుష్కలంగా కనిపించే ఆ పువ్వు గునుగు పువ్వు . తెలతెలవారుతుండగా మంచు బిందువులను మోస్తూ భానుడి లేలేత కిరణాలకు సింగిడి రంగులను ప్రతిబింబించే గునుగు పువ్వు అంటే తెలంగాణలో తెలియని వారు ఉండరు. దసరా నవరాత్రులలో తొమ్మిది రోజుల పాటు తెలంగాణలో ఏ వీధిలో చూసిన గునుగు పూల దిబ్బలే దర్శనమిస్తాయి. ముఖ్యంగా ఒకప్పుడు గ్రామాల్లో గునుగు పువ్వుకే రకరకాల రంగులు అద్ది బతుకమ్మలు పేర్చేవారు. నాడు ఊరు దాటగానే వయ్యారం గా ఊగుతూ పలకరించిన గునుగు పూలు.. నేడు కిలోమీటర్ల దూరం తిరిగి వెతికిన కనిపించడం లేదు. గునుగు పువ్వు కనిపించడమే గగనమైంది. బతుకమ్మలు పేరుచేందుకు గునుగు పూల కోసం ఊర్లకు ఊర్లు దాటి పోవాల్సి వస్తున్నది. మెదక్ జిల్లా వాసులైతే రాష్ట్రమే దాటిపోయి గునుగు పువ్వుల మోపులు తెచ్చుకుంటున్నారు.

### తంగేడు పూల కొరత

ఒకప్పుడు ఏ చేనులో చూసిన తంగేడు చెట్లు పూలతోటల కనిపించేవి. పట్టణాలు వేగంగా విస్తరిస్తుండడంతో చేళ్లను చదును చేసి వెంచరుగా మార్చి విక్రయిస్తున్నారు. దీంతో తంగేడు పువ్వు కొరత ఏర్పడిందని పలువురు అంటున్నారు. ఒకప్పుడు విరివిగా దొరికిన ఈ పూలు ఇప్పుడు మార్కెట్లో కూడా కానరావడంతో లేదు. ఒకవేళ దొరికిన తంగేడు పూల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. దీంతో మహిళలు ధరలు చూసి షాక్ కి గురవుతున్నారు. గతంలో రూ.500 తీసుకెళ్తే బతుకమ్మకు సరిపడా పూలు వచ్చేవి ఇప్పుడు రూ.2000 తీసుకొచ్చిన కనీసం బతుకమ్మకు సరిపడా పూలు కూడా రావడం లేదని వారు వాపోతున్నారు. ఈ ధరలకు తంగేడు,గునుగు పూల కొరతే కారణమని మహిళలు అంటున్నారు. తంగేడు పువ్వు లేని బతుకమ్మను ఊహించలేము అని తప్పని పరిస్థితుల్లో ఎంత దరైనా పెట్టి కొనుక్కొని వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడిందని మహిళలు అంటున్నారు.

### ఏ మార్కెట్లో చూసిన మస్తు రేట్లు

సద్దుల బతుకమ్మ, దసరా పండుగ నేపథ్యంలో మార్కెట్ కిటకిటలాడింది. ప్రజల అవసరాలను ఆసరాగా చేసుకున్న వ్యాపాలు పూల ధరలు అమాంతం పెంచేశారు. బతుకమ్మ పండుగ నేపథ్యంలో ప్రతి ఒక్కరు పూలు కొనుగోలు చేస్తారనే ఉద్దేశంతో వ్యాపారులు వాటి ధరలను సాధారణ రోజుల కన్నా 200 శాతం నుంచి 400 వరకు ధరలు పెంచి అమ్మకాలు సాగించారు. సాదారన రోజుల్లో బంతిపూల ధర కిలోకు రూ 30 నుంచి రూ.50లు పలికింది. కానీ శనివారం మార్కెట్లో బంతిపూల ధర కిలో రూ.100 నుంచి రూ.120 వరకు పలికింది. ఇక చామంతి, గులాబీ ధరలైతే సామాన్యులు కొనలేని స్థితికి చేరుకుంది. కిలో చామంతి, గులాబీ పూల ధరలు కిలోకు రూ.400 లకు పైగానే ఉండడం గమనార్హం. ధరల పై నియంత్రణ లేకపోవడంతో డిమాండ్ ను బట్టి ధరలు పెరగడం సర్వసాధారణంగా మారింది. దీనితో వినియోగదారులు పండుగ సమయాల్లో తీవ్రంగా నష్టపోవాల్సి వస్తుంది.

## విద్యతో మంచి భవిష్యత్తు సాధ్యం...

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- అనాథలనే భావన మనస్సు నుండి తీసివేయాలి
- జిల్లా యంత్రాంగం మీతో ఉన్నారనే ధైర్యంతో ముందుకు సాగాలి
- బాలసదనం పిల్లలతో కలిసి భోజనం చేసిన కలెక్టర్



**ఖమ్మం, అక్టోబర్ 10(మనం న్యూస్):** మనం బాగా చదువుకుంటే మంచి భవిష్యత్తు ఉంటుందని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. బతుకమ్మ సంబరాలలో పాల్గొన్న అనంతరం బుధవారం రాత్రి జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ బాలసదనంలో ఉన్న 27 మంది పిల్లలను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి.శ్రీజ, ట్రైనీ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ లతో కలిసి ఖమ్మం నగరంలో కావేరి రెస్టారెంట్ లో డిన్నర్ కు తీసుకొని వెళ్ళారు. ఈ సందర్భంగా పిల్లలతో కలెక్టర్ సరదాగా గడిపారు. అనాధ అనే భావన తొలగించుకోవాలని, ఇతర పిల్లలతో సమానంగా అన్ని రంగాలలో రాణించేందుకు అన్ని అవకాశాలు అందుబాటులో ఉన్నాయని కలెక్టర్ తెలిపారు. ప్రస్తుతం విద్యపై శ్రద్ధ పెట్టాలని, మనం ఇప్పుడు బాగా చదువుకుంటే మంచి స్థాయికి చేరుకొని ఆనందమైన జీవితం గడపవచ్చని, నిర్దేశించుకున్న లక్ష్యాలు సాధించవచ్చు అని కలెక్టర్ తెలిపారు. బాల సదనంలోని పిల్లలంతా గొప్ప స్థాయికి చేరుకునేందుకు అవసరమైన అన్ని రకాల సహాయ, సహకారాలు జిల్లా యంత్రాంగం అందజేస్తుందని తెలిపారు. చారిత్రాత్మక ప్రదేశాలు, చరిత్రకలిగిన, విజ్ఞాన,పరిశోధకమైన ప్రాంతాలు, ఆహ్లాదకరమైన విహారయాత్రల సౌకర్యాలకు కల్పిస్తామని మీకు ఎల్లవేళలా తోడుగా నిలుస్తామని పిల్లలకు కలెక్టర్ భరోసా కల్పించారు. అనంతరం రెస్టారెంట్ లో పిల్లలతో కలిసి కలెక్టర్ భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి కె. రాంగోపాల్ రెడ్డి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## తహసీల్దార్ కార్యాలయంలో ఘనంగా బతుకమ్మ పండగ సంబరాలు



**తిరుమలగిరి(సాగర్)అక్టోబర్10(మనం న్యూస్) :** తిరుమలగిరి సాగర్ మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయ ప్రాంగణంలో గురువారం బతుకమ్మ పండగ సంబరాలను ఘనంగా నిర్వహించారు. బతుకమ్మ పండుగ సంబరాలలో డిప్యూటీ తహసీల్దార్ నాగమణి పాల్గొని మహిళా ఉద్యోగులతో కలిసి బతుకమ్మను ఆడారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో జరుపుకునే అతి పెద్ద పండుగ బతుకమ్మ అని తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతికగా బతుకమ్మ పండుగను జరుపుకోవడం సంతోషంగా ఉందని అన్నారు. ముందు తరాలకు పిల్లలకు బతుకమ్మ పండుగ యొక్క విశిష్టతను గురించి తెలియజేస్తూ ఆహ్లాదకరమైన వాతావరణంలో పండుగను జరుపుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా ఉద్యోగులు, కార్యాలయ సిబ్బంది ,మహిళలు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్ జన్మదిన వేడుకలు



**తిరుమలగిరి(సాగర్)అక్టోబర్10(మనం న్యూస్) :** మండల కేంద్రంలో మాజీ శాసనసభ్యులు బి ఆర్ ఎస్ నియోజకవర్గ ఇంచార్జి నోముల భగత్ కుమార్ జన్మదిన వేడుకలను మండలపార్టీ ఆధ్వర్యంలో ఘనంగా జరిపారు.ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు పిడిగం నాగయ్య ముదిరాజ్ మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధి కొరకు అణగారిన వర్గాలు బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం నిరంతరం మాజీ శాసనసభ్యులు నోములభగత్ కృషి చేసిన రాని ఎలక్షన్ లు రాజకీయలతో సంబంధం లేకుండా నిరంతరం ప్రజల మధ్య ఉండే నాయకుడు నోముల భగత్ కుమార్ అని, నియోజకవర్గ ప్రజల బాగోగులు చూసుకుంటు అనునిత్యం ప్రజల మధ్యలోనే ఉండే భగత్ కుమార్ నిండు నూరేళ్ల సుఖసంతోషాల ఆయురారోగ్యాలతో ఇంకెన్నో ఉన్నత శిఖిరాలు అధిరోహించాలని మండల ప్రజలు కోరుకుంటున్నారు అన్నారు. ఈ కార్యక్రమం లో పాక్స్ వైస్ చైర్మన్ గజ్జల శ్రీనివాసరెడ్డి, నాగేండ్ల వెంకటరెడ్డి, ఇస్రం నగేష్,శాగం కోటిరెడ్డి, మేరావత్ హతిరం, గుండాల కృష్ణ,ఇస్లావత్ సీతానాయక్,కోమల్లబుచ్చిబాబు,మేరావత్ రతన్,జరుపుల సీతారామ్, కేతేపల్లి సైదులు, జూపల్లి గోపి, మహేశ్వరం నాగరాజు, వల్లపు పరమేష్, వల్లపు బ్రహ్మం,శేఖర్,శివ,కోటి తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక ఆర్థిక దృక్పథం పుస్తకం ఆవిష్కరణ

**భూపాలపల్లి,అక్టోబర్ 10(మనం న్యూస్) :** ఆర్థిక వృద్ధి, సామాజిక అభివృద్ధి, కీలక ఆర్థిక సూచికలను క్రోడీకరించి ఆర్థిక వ్యవస్థలోని వివిధ రంగాలలో మన రాష్ట్రం ఎలా పురోగమిస్తోందో తెలంగాణ సామాజిక ఆర్థిక దృక్పథం 2024 తెలియచేస్తుందని కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. గురువారం కలెక్టర్ ఛాంబర్ లో ముఖ్య ప్రణాళిక శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ సామాజిక ఆర్థిక దృక్పథం 2024 తెలుగు పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమానికి సంబంధించిన సమగ్ర సమాచారం ఈ పుస్తకంలో పొందుపరిచినట్లు పేర్కొన్నారు. వ్యవసాయం,ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ,ఫార్మాస్యూటికల్స్‌తో సహా విభిన్న రంగాల ద్వారా రాష్ట్ర ఆర్థిక స్థితిని, రాష్ట్రం యొక్క వ్యూహాత్మక స్థానం, నైపుణ్యం కలిగిన శ్రామికశక్తి , సహాయక విధానాలు గణనీయమైన పెట్టుబడులు, ఆర్థిక వృద్ధి మరియు ఉపాధి అవకాశాలను తెలియ చేస్తూ ప్రణాళికా శాఖ ఈ పుస్తకాన్ని రూపొందించినట్లు ఆయన తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగాలు సాధనలో వివిధ పోటీ పరీక్షలకు సన్నద్ధం అవుతున్న అభ్యర్థులకు ఈ పుస్తకం ఎంతగానో ఉపయోగ పడుతుందని అన్నారు.సమగ్ర సమాచారంతోపుస్తక రూపకల్పనలో భాగస్వాములైన అన్ని విభాగాల అధికారులను, సిబ్బ



ందిని కలెక్టర్ అభినందించారు.ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయ లక్ష్మి, ముఖ్య ప్రణాళిక అధికారి బాబూరావు, గణాంక అధికారి బి.జవహర్ లాల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మావోయిస్టు కదలికలపై ప్రత్యేక నిఘా పెట్టాలి



- ఎస్పీ శ్రీ కిరణ్ ఖరే

**మహాముత్తారం,అక్టోబర్ 10(మనం న్యూస్) :** మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో పనిచేసే పోలీసులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, మావోయిస్టుల కదలికలపై ప్రత్యేక నిఘా పెట్టాలని ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. గురువారం ఎస్పీ అడవి ముత్తారం పోలీసు స్టేషన్ ను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీసు సిబ్బంది పని తీరు తెలుసుకుని, సాంకేతికంగా ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండి వృత్తి నైపుణ్యం పెంచుకోవాలని సూచించారు. పోలీసులు కేటాయించిన విధులను సమర్థవంతంగా నిర్వర్తించాలన్నారు. అనంతరం పోలీస్ స్టేషన్ పరిసరాలు, స్టేషన్‌లోని సిబ్బంది వివరాలు, రికార్డుల నిర్వహణ, పిఎస్ కేసుల స్థితిగతులు, పోలీస్ స్టేషన్ పరిధిలో నేరాలు జరిగే ప్రాంతాలు, శాంతిభద్రతలు, సంఘ వ్యతిరేక కార్యకలాపాల గురించి అడిగి ఎస్సై మహేంద్ర కుమార్ ను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా యువతను నిర్వీర్యం చేస్తున్న గంజాయిపై, పేకాట పై ఉక్కుపాదం మోపాలని అలాగే పోలీస్ స్టేషన్ లో ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని, కేసులను త్వరితగతిన పూర్తి చేసి బాధితులకు తగు న్యాయం జరిగేలా పనిచేయాలని ఎస్పీ ఆదేశించారు. మండలంలో మావోయిస్టులు ఎలాంటి చర్యలకు దిగకుండా పటిష్ఠ చర్యలు తీసుకోవాలని చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచి ంచారు. పెండింగ్ కేసులను సత్వరంగా పరిష్కరించాలని, పోలీస్ స్టేషన్లోని రికార్డు లను ఫైళ్లను సక్రమంగా నిర్వహించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాటారం డిఎస్పీ జి. రామ్మోహన్ రెడ్డి, కాటారం సీఐ నాగార్జున రావు, సీసీ ఫసియొద్దీన్, పోలీ సు స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.


# కేంద్ర మంత్రిని కలిసిన నాయకులు

**మహాదేవపూర్,అక్టోబర్ 10(మనం న్యూస్) :** కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ను మహాదేవపూర్ మండల బి జె వై ఎం నాయకులు మర్యాదపూర్వకంగా కలిసారు.మండలంలోని పలు సమస్యల ను కేంద్ర మంత్రి సంజయ్ కుమార్ ద్రుష్టి కి తీసుకెళ్లారు. గ్రామాలలో జరగాల్సిన అభివృద్ధి గురించి వివరించారు. మహాదేవపూర్ మండలంలో నడుస్తున్న ఇసుక క్వారీల ద్వారా ప్రజల ఎదుర్కొంటున్న ఇబ్బందులపై మంత్రి కి తెలిపారు,ఇసుక లారీలు గ్రామాలనుండి వెళ్లడం వల్ల పంట పొలాలకు నష్టం వాటిల్లుతుందని దుమ్ము దూళి తో ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారని వారి సమస్యలు పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను బండి సంజయ్ కి బీజేవైఎం నాయకులువివరించారు. కేంద్ర మంత్రిని కలిసిన వారిలో బీజేవైఎం మండల అధ్యక్షుడు రాంశెట్టి మనోజ్, జిల్లా ఉపాధ్యక్షులు లింగంపల్లి జోగేశ్వర్ రావు, మండల ప్రధాన కార్యదర్శి పొట్లసి



రి శ్రీకాంత్,కార్యదర్శి సుమన్ లు వున్నారు.

## ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి



**మహబూబాబాద్, అక్టోబర్ 10(మనం న్యూస్):** ప్రభుత్వ పథకాలను యువత సద్వినియోగం చేసుకొని ఉపాధి పొందాలని కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ పేర్కొన్నారు. గురువారం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో (డిఐపిసి) జిల్లా స్థాయి ఇండస్ట్రియల్ ప్రమోషన్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ టీ-ప్రైడ్ స్కీమ్ ద్వారా జిల్లాలోనీ షెడ్యూల్ ట్రైబ్ (ఎస్టీ) 25 మందికి రూపాయలు-67, 81,379, లక్షలు, షెడ్యూల్ క్యాస్ట్ (ఎస్సి) 02, మందికి రూపాయలు -5,73, 165, లక్షలు, మొత్తం 73,లక్షల 54వేల 544/- రూపాయల నిధుల కేటాయింపు కోసం కమిటీ, ప్రభుత్వ నిబంధనల ప్రకారం (27) మంది ఎస్సి,ఎస్టీ, లబ్ధిదారులకు సబ్సిడీ ఋణాల ప్రతిపాదనలు పంపమన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పథకాలు పిఎం విశ్వకర్మ, టీ ప్రైడ్, తదితర సౌకర్యాల ద్వారా జిల్లాలోని యువతీ, యువకులు వ్యాపార రంగాల్లో ప్రవేశించి ఉపాధి అవకాశాలను పొందాలని సూచించారు, పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో వాటర్ ప్లాంట్, పౌల్ట్రీ ఫామ్, రైస్ మిల్లు, జేసిబి, లారీలు, చిల్లి వ్యాపారం తదితర వాణిజ్య వ్యాపారాలు ఉన్నాయని, ప్రజలు ఉపయోగించుకోవాలన్నారు. యువతి,యువకులు, ప్రజలకు ప్రభుత్వం నుండి వచ్చే పథకాలపై పూర్తి అవగాహన కల్పించాలని సంబధిత అధికారులకు సూచించారు. భారీ వర్షాలు, వరదల కారణంగా దెబ్బతిన్న గ్రామాల్లో ప్రజలకు తమ పరిధిలో ఉన్న ప్రభుత్వ పథకాల ద్వారా ఉపాధి అవకాశాలు కల్పించాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా పరిశ్రమల శాఖ జిఎం ఏ.సత్యనారాయణ,ఎస్పీడీసీఎల్ ఎస్ఈ నరేష్, ఎస్టీ, ఎస్సి ,సంక్షేమశాఖల అధికారులు, ఆర్డీవో సాయి చరణ్, సంబధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## క్రీడాకారులకు దుస్తుల పంపిణీ



**మహాదేవపురం, అక్టోబర్ 10 (మనం న్యూస్) :** మండలంలోని కుదురుపల్లి గ్రామ కొత్త గూడెం కు చెందిన క్రికెట్ క్రీడాకారులకు గ్రామానికి చెందిన ఆర్ ఎంపీ వైద్యుడు, మాజీ ఉప సర్పంచ్ అశోక్ క్రీడా దుస్తులను అందజేశారు. ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ యువత క్రీడల పట్ల మక్కువ చూపాలని క్రీడలతో శారీరక, మానసిక దృఢత్వం ఏర్పడుతుందని అన్నారు.

## ఓ వైపు వర్షం మరోవైపు సద్దుల బతుకమ్మ వేడుకలు



**చిట్యాల,అక్టోబర్ 10 (మనం న్యూస్) :** చిట్యాల మండల కేంద్రంలో ఓవైపు వర్షం కురుస్తున్న మరోవైపు మహిళలు రంగురంగుల పూలతో బతుకమ్మను పేర్చి బతుకమ్మ ఆడారు ఒక్కసారిగా ఉరుములు మెరుపులతో భారీ వర్షం కురుస్తున్న మహిళలు వర్షాన్ని సైతం లెక్కచేయకుండా సద్దుల బతుకమ్మ ఆట ఆడారు. తీరొక్క పూలతో అందంగా తీర్చిదిద్దిన బతుకమ్మలను ఒకేచోట చేర్చి తెలు గింటి ఆడపడుచులు ఆడుతున్న ఆట పాటల గ్రామాలు మురిసి పోయాయి.


## దసరా పండుగా సందర్భంగా కార్మికులకు దుస్తులు పంపిణీ




**చేవెళ్ల, అక్టోబర్ 10 (మనం న్యూస్) :** రంగారెడ్డి జిల్లా చేవెళ్ల నియోజకవర్గం లోని చేవెళ్ల మండలం దామరగిద్ద గ్రామం లో గ్రామపంచాయతీ కార్మికులకు మాజీ సర్పంచ్ మధుసూదన్ గుప్తా గురువారం నాడు గ్రామపంచాయతీ కార్మికుల కు దసరా పండుగ శుభ సందర్భంగా కొత్త బట్టలు కార్మికులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సంజనశ్రీ,కారోబార్ భీమ్ రాజ్,కాంగ్రెస్ పార్టీ నాయకులు బ్యాగరి సంజీవ,దొడ్డి మల్లేష్,తదితరు లు పాల్గొన్నారు.



# కన్నీటి వీడ్కోలు



**ముంబై, అక్టోబర్ 10 (మనం న్యూస్):** పారిశ్రామిక దిగ్గజం,టాటా గ్రూప్స్ గౌరవ ఛైర్మన్ రతన్ టాటా అంత్యక్రియలు అశ్రునయనాల మధ్య పూర్తయ్యాయి. మహారాష్ట్ర ప్రభుత్వ అధికార లాంఛనాలతో నిర్వహించారు. అంతకుముందు పలువురు ప్రముఖులు రతన్ టాటా పార్థివదేహం వద్ద నివాళి అర్పించారు. ప్రజల సందర్శన కోసం టాటా పార్థివదేహాన్ని ఆయన నివాసం నుంచి ఎన్‌సీపీఏ గ్రౌండ్‌కు తరలించారు. అనంతరం గురువారం సాయంత్రం అక్కడ నుంచి వర్లీ వరకు కొనసాగిన అంతిమయాత్రలో భారీ సంఖ్యలో ప్రముఖులు, అభిమానులు పాల్గొన్నారు. వర్లీ శ్మశానవాటికలో రతన్ టాటా పార్థివదేహానికి అంత్యక్రియలు పూర్తిచేశారు. మహారాష్ట్ర ప్రభుత్వం అధికారిక లాంఛనాలతో నిర్వహించింది. అయితే, పార్సీ మతస్థుడైనప్పటికీ ఎలక్ట్రిక్ విధానంలో అంత్యక్రియలు పూర్తయ్యాయి. కేంద్రహోంమంత్రి అమిత్ షా, కేంద్రమంత్రులు పీయూష్ గోయల్, సీఎం ఏక్‌నాథ్ షిండే, డిప్యూటి సీఎం ఫడ్నవీస్, శక్తికాంద్ దాస్, అంబానీ దంపతులు, ఇతర ప్రముఖులు నివాళి అర్పించారు. హిందూ, ముస్లింల మాదిరి కాకుండా పార్సీల అంత్యక్రియలు భిన్నంగా ఉంటాయి. మానవ శరీరాన్ని ప్రకృతి బహుమతిగా భావిస్తారు. అందుకే శరీరాన్ని తిరిగి ఇచ్చే సంప్రదాయాన్ని పాటిస్తారు. దహనం, ఖననం చేయడం వల్ల ప్రకృతి వనరులైన నీరు, గాలి, అగ్ని కలుషితం అవుతాయని జొరాస్ట్రియన్‌ల విశ్వాసం. అందుకే ప్రత్యేక విధానంలో అంత్యక్రియలు చేస్తారు. అంత్యక్రియలకు ముందు పార్సీ సంప్రదాయం ప్రకారం ప్రార్థనలు నిర్వహిస్తారు. అనంతరం పార్థివదేహాన్ని అంత్యక్రియల కోసం నిర్దేశిరచిన ప్రత్యేక ప్రదేశానికి తీసుకెళ్తారు. దాన్ని టవర్ ఆఫ్ సైలెన్స్ లేదా దఖ్మా అని పిలుస్తారు. రాబందులు వచ్చి తినేందుకు వీలుగా ఆ ప్రదేశంలో పార్థివదేహాన్ని ఉంచుతారు. ఈ మొత్తం పద్ధతిని దోఖ్‌మేనాశీనిగా పేర్కొంటారు. మన దేహం ప్రకృతి నుంచి వచ్చింది అలాగే తిరిగి ఐక్యమవ్వాలని వీరి ఆశయం. పార్సీల సంప్రదాయం ఇలా ఉన్నప్పటికీ..మారుతున్న పర్యావరణ పరిస్థితులు, రాబందుల సంఖ్య తగ్గిపోవడం వంటి సమస్యల కారణంగా దఖ్మా పద్ధతిలో అంత్యక్రియలు కష్టంగా మారింది. దీంతో సోలార్ లేదా విద్యుత్ విధానంలో దహన వాటికల్లోనే పార్సీలు అంత్యక్రియలు నిర్వహిస్తున్నారు. నీరు, అగ్ని, నేల కాలుష్యం కాకుండా జొరాస్ట్రియన్ నియమాలకు అనుగుణంగానే అంతిమ సంస్కారాలు కొనసాగిస్తున్నారు. రతన్ టాటా మరణించిన తర్వాత ఆయన అంత్యక్రియలు ఏ పద్ధతిలో జరుపుతారన్న దానిపై విస్తృత చర్చ జరిగింది. ఆయన పార్థీవ దేహం వద్ద పార్సీ, ముస్లిం, క్రిస్టియన్ , సిఖ్ అలాగే హిందూ మతాలకు చెందిన వారు ప్రార్థనలు చేస్తూ కనిపించారు. రతన్ టాటాకు నివాళులు అర్పించేందుకు పెద్ద ఎత్తున ప్రజలు, వీఐపీలు ముంబైకి తరలి వచ్చారు రతన్ టాటా ఒక్క వ్యాపారవేత్తంగానే కాకుండా సేవతత్పరతతో చాలా దేశ ప్రజల మన్ననలు పొందారు. అందుకే ఆయన లేరనే వార్త తెలిసిన తర్వాత అందరూ సంతాపం వ్యక్తం చేస్తున్నారు.

## రతన్ టాటా మృతికి రాష్ట్రపతి, ప్రధాని, రాహుల్ సంతాపం



రతన్ టాటా మరణ వార్తతో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ఉపరాష్ట్రపతి ధన్‌ఖడ్, ప్రధాని మోదీ, లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ సహా పలువురు ప్రముఖులు సంతాపం వ్యక్తం చేశారు. రతన్ టాటా అంత్యక్రియలను అధికార లాంఛనాలతో నిర్వహిస్తామని మహారాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. దిగ్గజ వ్యాపారవేత్తకు నివాళి అర్పిస్తూ గురువారాన్ని సంతాప దినంగా ప్రకటించింది. అలాగే రతన్ టాటా మృతికి సంతాపం తెలుపుతూ జార్ఖండ్ సీఎం హేమంత్ సోరెన్ గురువారం సంతాప దినం ప్రకటించారు. రతన్ టాటా మరణం పట్ల రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సంతాపం వ్యక్తం చేశారు. భారత్ ఒక దిగ్గజ పారిశ్రామికవేత్తను కోల్పోయిందన్నారు. ఆయన చేసిన సేవలు ప్రపంచంలోని ఎందరికో స్ఫూర్తిదాయకమని ఎక్స్ వేదికగా ఆమె కొనియాడారు. రతన్ టాటా మరణం పట్ల ప్రధాని నరేంద్ర మోడీ సంతాపం తెలిపారు. రతన్ టాటా దూరదృష్టి ఉన్న వ్యాపార వేత్త అని మోడీ కొనియాడారు. ప్రతిష్టాత్మక వ్యాపార సంస్థలకు స్థిరమైన నాయకత్వం అందించారని, మెరుగైన సమాజం కోసం ఆయన కృషి చేశారన్నారు. వ్యాపారం, దాతృత్వంలో రతన్ టాటా శాశ్వత ముద్ర వేశారని ఎఐసిసి అగ్రనేత రాహుల్ ప్రశంసించారు. పారిశ్రామికవేత్త, గొప్ప మానవతావాదిని భారత్ కోల్పోయిందని బాధను వ్యక్తం చేశారు. రతన్ టాటా నిష్క్రమణ పారిశ్రామికరంగానికి, దేశానికి తీరనిలోటు అని అన్నారు. నిబద్ధత, విలువలకు కట్టుబడిన గొప్ప వ్యక్తి రతన్ టాటా అని ప్రశంసించారు.

## గుడ్ బై మై డియర్ లైట్ హౌస్..



'నీ నిష్క్రమణతో మన స్నేహంలో ఏర్పడిన లోటు ఎన్నటికీ తీరనిది. నా మిగిలిన జీవితం మొత్తం ఆ లోటును భర్తీ చేసుకోవడానికి ప్రయత్నిస్తాను. గుడ్ బై మై డియర్ లైట్ హౌస్''. రతన్ టాటా మరణం తర్వాత ఆయన యువ స్నేమితుడు శాంతను నాయుడు సోషల్ మీడియాలో చేసిన పోస్ట్ ఇది. ప్రస్తుతం ఈ పోస్ట్ సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అవుతోంది. కాగా.. కొన్నేళ్ల నుంచి రతన్ టాటా, శంతను నాయుడు మంచి స్నేహితులుగా ఉన్నారు. వీరిద్దరి స్నేహం కూడా ఓ రకంగా హాట్ టాపిక్ అనే చెప్పాలి. దేశం గర్వించదగ్గ బిలియనీర్ బిజినెస్మెన్ రతన్ టాటాతో ఈ కుర్రాడికి స్నేహం ఏంటని అంతా ఆశ్చర్యపోయారు. కానీ వాటిని పట్టించుకోకుండా వీరిద్దరి స్నేహం చాలా ఏళ్ల పాటు కొసాగింది. 2018 నుంచి శంతను రతన్‌టాటాకు అసిస్టెంట్‌గా ఉంటున్నారు. టాటా ట్రస్ట్‌లో యంగెస్ట్ జనరల్ మేనేజర్‌గా, టాటాకు అత్యంత నమ్మకస్తుడైన అసిస్టెంట్‌గా శంతనుకు మంచి పేరుంది. అయితే వీరిద్దరి మధ్య స్నేహం పెరగడానికి కారణం మాత్రం వీధి కుక్కలపై ఉన్న ప్రేమే. అలా 80ల్లో ఉన్న రతన్ టాటాకి, 20ల్లో ఉన్న శంతనుకు మధ్య ఓ విడదీయలేని బాండింగ్ ఏర్పడింది.



## రతన్ టాటాకు భారత రత్న!

### మహారాష్ట్ర కేబినేట్ ప్రతిపాదన

దిగ్గజ పారిశ్రామికవేత్త, ప్రముఖ ఫిలాత్రఫిస్ట్ రతన్ టాటా ఇక లేరన్న విషయం అందరికీ తెలిసిందే. అక్టోంబర్ 9న భారతదేశం ఓ గొప్ప మనవతా మూర్తిని కోల్పోయింది. మహారాష్ట్ర మంత్రివర్గం అక్టోంబర్ 10ని సంతాప దినంగా ప్రకటించింది. మహారాష్ట్ర ప్రభుత్వం రతన్ టాటా అంత్యక్రియలు అధికారికంగా నిర్వహిస్తోంది. భారతరత్న అవార్డుకు ఇండస్ట్రియలిస్ట్ రతన్ టాటా పేరును ప్రతిపాదించాలని మహారాష్ట్ర ప్రభుత్వం కేబినెట్ సమావేశంలో నిర్ణయించింది. ముంబైలోని ఎన్సిపిఎలో రతన్ టాటా భౌతికకాయాన్ని ప్రజల సందర్శనార్థం ఉంచారు. పార్టీలకు అతీతంగా నాయకులు ఆయనకు నివాళులు అర్పించడానికి తరలివస్తున్నారు. దివంగత పారిశ్రామికవేత్తకు భారతరత్న ఇవ్వాలని కేంద్రాన్ని కోరుతూ మహారాష్ట్ర మంత్రివర్గం తీర్మానం చేసింది. దేశంలో రెండవ అత్యున్నత పౌర పురస్కారం పద్మవిభూషణ్ ఇది వరకే ఆయనకు లభించింది. కొత్త వ్యాపారాలను నెలకొల్పి దేశాన్ని పురోగతి, అభివృద్ధి పథంలో తీసుకెళ్లవచ్చని ఆయన నిరూపించారని కాబినేట్ గుర్తుచేసుకుంది. దేశం పట్ల ప్రేమ, సమాజ అభ్యున్నతి కోసం నిజాయితీ భావాలుతో రతన్ టాటా పని చేశారని ఆయన సేవలు కొనియాడారు. దేశం పట్ల, సమాజం పట్ల నిబద్ధత కలిగిన ఓ మహానీయుడిని మనం కోల్పోయామన్నారు.

## వ్యాపార రంగంలో విలువలకు పట్టం కట్టారు

### రతన్ టాటా మరణంపై రేవంత్, కేసీఆర్ దిగ్భ్రాంతి



**హైదరాబాద్ :** ప్రముఖ పారిశ్రామిక వేత్త, మానవతావాది రతన్ టాటా మరణం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మాజీ సీఎం కేసీఆర్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈరోజు దేశం ఒక గొప్ప వ్యక్తిని కోల్పోయిందని రేవంత్ రెడ్డి అన్నారు. ఆయన నిష్క్రమణ పారిశ్రామిక రంగానికే కాకుండా యావత్ దేశానికి తీరని లోటు అని అన్నారు. రతన్ టాటా వ్యాపార రంగంలో నిబద్ధతకు, విలువలకు కట్టుబడిన గొప్ప వ్యక్తిగానే కాకుండా దాతృత్వానికి ప్రతీక అని ముఖ్యమంత్రి కొనియాడారు. పద్మవిభూషణ్ సహా అనేక గౌరవ పురస్కారాలు అందుకున్న రతన్ టాటా ఇక మన మధ్య లేకపోవడం బాధకరమని అన్నారు. టాటా చారిటబుల్ ట్రస్టు ద్వారా ఎనలేని సేవలు అందించారని, విద్య, వైద్యం, గ్రామీణాభివృద్ధి రంగాల్లో విశిష్ట సేవలు అందించారని గుర్తుచేశారు. రతన్ టాటా ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తూ.. ఆయన కుటుంబసభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నానని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. టాటా చారిటబుల్ ట్రస్టు ద్వారా రతన్ టాటా ఎనలేని సేవలు అందించారని, విద్య, వైద్యం, గ్రామీణాభివృద్ధి రంగాల్లో అందించిన సేవలు చిరస్మరణీయమని అన్నారు రేవంత్. రతన్ టాటా ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నామని అన్నారు.

# జంతు ప్రేమికుడు రతన్ టాటా...

రతన్ టాటాకు కుక్కలంటే ప్రాణం.. ఆయన బిజినెస్ పనిమీద వెళ్తున్నప్పుడు రోడ్డుపై ఉన్న వీధికుక్కల దయనీయ స్థితిని చూసి చాలా బాధపడేవారు. వాటిని ఇంటికి తీసుకొచ్చి.. కన్నబిడ్డలుగా పెంచుకునేవాడు టాటా. బాంబే హౌస్‌లో ఓ ఫ్లోర్ మొత్తం వీధికుక్కల పెంచడానికి కేటాయించారు. అందులో పదుల సంఖ్యలో వీధికుక్కలు పోషిస్తారారు. రతన్ టాటా మృతితో ఆ కుక్కలన్నీ అనాథలైయ్యాయి.

### రతన్ టాటాకు గోవా అంటే ప్రాణం

గోవా అనే పెట్ డాగ్ ఆయనకు చాలా ఇష్టం. రతన్ టాటా గోవాకు ఓ పని మీద పెళ్లినప్పుడు అక్కడ రోడ్డుపై చూసిన కుక్కే గోవా.. ఆయన గోవా వెళ్లినప్పుడు దొరికింది. కాబట్టి.. దానికి ముద్దుగా గోవా అని పేరు పెట్టుకున్నాడు. బాంబే హౌస్లో ఎన్ని కుక్కలున్నా ఆయనకు గోవా అంటే ప్రాణం.. దానితో ఎక్కువ టైం గడపడానికి ఇష్టపడేవాడు.

### టాంగో, టిటో జబ్బు పడ్డాయని అవార్డ్ తీసుకోవడానికి లండన్ పోలే..

2018లో ప్రిన్స్ చార్లెస్ నుంచి ప్రతిష్టాత్మకమైన జీవితకాల సాఫల్య పురస్కారానికి రతన్ టాటా ఎంపికయ్యారు. అవార్డ్ తీసుకోవాలని లండన్ నుంచి పిలుపు వచ్చింది. బకింగ్హామ్ ప్యాలెస్ లో బ్రిటిష్ ఏషియన్ ట్రస్ట్ నిర్వహించిన కార్యక్రమంలో ఇంగ్లాండ్ రాణి చార్లెస్ నుంచి జీవితకాల సాఫల్య పురస్కారాన్ని రతన్ టాటా తీసుకోవాల్సిఉండే. అప్పుడు ఆయన పెంపుడు కుక్కలు టాంగో, టిటో లు అనారోగ్యం బారిన పడ్డాయి.. ఆ కారణంగా తాను రాలేనని చెప్పారు రతన్ టాటా. తన పెంపుడు జంతువు ఆరోగ్యానికి ఆయన అంత ప్రాధాన్యత ఇచ్చేవారు. ఈ విషయాన్ని ఆయన క్లోజ్ ఫ్రెండ్స్ లో ఒకరైన సుహెల్ సేథ్ మీడియాతో చెప్పారు.

### ది స్మాల్ యానిమల్ హాస్పిటల్, (ముంబైలో మహాలక్ష్మి)

జంతువుల పట్ల టాటాకు ఉన్న ప్రేమ అతని పెంపుడు జంతువులతోనే ఆగిపోలేదు. ఆయన కుక్కల్లో ఓ దానికి జబ్బు చేసి సరైన చికిత్స అందట్లేదని చాలా బాధపడ్డాడు. తర్వాత ఇలా జరగకూడదని రూ.165 కోట్లతో ఓ పెద్ద హాస్పిటల్ ను కట్టించారు. జూలై 2023లో టాటా ముంబైలోని మహాలక్ష్మి అనే పేరుతో ది స్మాల్ యానిమల్ హాస్పిటల్ ప్రారంభించారు. 98వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఐసియులు, హెచ్డియులు, సిటి స్కాన్లు, ఎంఆర్ఐ, ఎక్సేలు మరియు అల్ట్రాసౌండ్ మెషీన్లు వంటి అత్యాధునిక సాంకేతికత సేవలతో ఫ్రీగా పెంపుడు జంతువులకు ఇక్కడ ట్రీట్ మెంట్ చేస్తారు. ఈ హాస్పిటల్ ఉంది. ఇది జంతువులకు డెర్మటాలజీ, డెంటల్ కేర్, ఆప్తాల్మాలజీ మరియు ఇతర ప్రత్యేక చికిత్సలను అందిస్తుంది. టాటాకు ఈ ప్రాజెక్ట్ ప్రర్సనల్.



## రతన్ టాటాకు భారత క్రికెటర్లు నివాళులు

టీమిండియా క్రికెటర్లు రతన్ టాటాకు నివాళులు అర్పించారు. దిగ్గజ క్రికెటర్ సచిన్ టెండూల్కర్‌తో పాటు టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, హార్దిక్ పాండ్య ఆయన మరణానికి విచారం వ్యక్తం చేస్తూ సోషల్ మీడియా వేదికగా స్పందించారు. విరాట్ కోహ్లీ తన ఇన్‌స్టాగ్రామ్‌లో 'మీరు ఎప్పటికీ మా హృదయాలలో ఉంటారు' రెస్ట్ ఇన్ పీస్ అని తెలిపాడు. సచిన్ టెండూల్కర్ తన చివరి నివాళులు అర్పించడానికి కోల్బాలోని రతన్ టాటా నివాసానికి వెళ్ళాడు. 'రతన్ టాటా మరణంతో దేశం కదిలిపోయింది. అతనితో సమయం గడపడం నా అదృష్టం. మీరు నిర్మించిన సంస్థలు మరియు మీరు స్వీకరించిన విలువల ద్వారా మీ వారసత్వం కొనసాగుతుంది'.అని సచిన్ తన ఎక్స్ లో తెలిపాడు. 'మీది గోల్డెన్ హార్ట్. మీ వ్యక్తిత్వం ఎప్పటికీ గుర్తుండిపోతుంది'. అని రోహిత్ తన సంతాపాన్ని తెలిపాడు. 'మీది గోల్డెన్ హార్ట్. మీ వ్యక్తిత్వం ఎప్పటికీ గుర్తుండిపోతుంది'. అని రోహిత్ తన సంతాపాన్ని తెలిపాడు బంగారు హృదయం ఉన్న వ్యక్తి. సార్, ప్రతి ఒక్కరినీ మంచిగా మార్చడానికి తన జీవితాన్ని నిజంగా పట్టించుకునే మరియు జీవించిన వ్యక్తిగా మీరు ఎప్పటికీ గుర్తుండిపోతారు' అని రోహిత్ తన పోస్ట్‌కు క్యాప్షన్ ఇచ్చాడు.

## విలువ కట్టలేని రత్నాన్ని కోల్పోయిన భారత్

దిగ్గజ పారిశ్రామిక వేత్త, పద్మవిభూషణ్ రతన్ టాటా మరణంతో భారత్ విలువ కట్టలేని రత్నాన్ని కోల్పోయిందని రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) చీఫ్ మోహన్ భగవత్ అన్నారు. రతన్ టాటా మరణంతో భారతీయులు తీవ్ర విచారంలో మునిగిపోయారని తెలిపారు. భారతదేశాభివృద్ధిలో ఆయన పోషించిన కీలక పాత్రను దేశ ప్రజలు నిరంతరం గుర్తించుకుంటారన్నారు. తన ప్రత్యేక ఆలోచనలే కాకుండా.. పని విధానంతో రతన్ టాటా అందరికీ స్ఫూర్తిదాయకంగా నిలిచారని వివరించారు. రతన్ టాటా పవిత్ర స్మృతులకు ఈ సందర్భంగా ఆయన వినయ పూర్వక నమస్కారాలు తెలిపారు.

## మిస్టర్ టి.. గుడ్ బై..

### వైరల్ అవుతోన్న ఆనంద్ మహీంద్రా పోస్ట్



టాటా సంస్థల ఛైర్మన్ రతన్ టాటా(86) ఇక లేరన్న నిజాన్ని అంగీకరించలేకపో తున్నానని మహీంద్రా గ్రూప్ ఛైర్మన్ ఆనంద్ మహీంద్రా పేర్కొన్నారు. భారతదేశ ఆర్థిక వ్యవస్థ చారిత్రాత్మకమైన స్థానంలో ఉండటానికి రతన్ టాటా దేశానికి అందించిన సేవలు కూడా ఒక కారణమని పేర్కొన్నారు. ఆయన మార్గదర్శకత్వం భవిష్యత్ తరానికి ఎంతో అమూల్యమైనదని తెలిపారు. ఆయన సంస్కరణలను పాటించడమే మనం ఆయనకు ఇచ్చే అసలైన నివాళి అని పేర్కొన్నారు. 'మిస్టర్ టి'కి ఇక గుడ్ బై. మిమ్మల్ని ఎప్పటికీ మరచిపోను.. ఎందుకంటే లెజెండ్స్‌కు ఎప్పటికీ చావు ఉండదు' అని ఎక్స్‌లో చేసిన పోస్ట్‌లో పేర్కొన్నారు.



## అంతిమయాత్రలో పాల్గొన్న తెలుగు రాష్ట్రాల ప్రముఖులు

తెలుగు రాష్ట్రాల నుంచి సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ తోపాటు దేశవ్యాప్తంగా ఉన్న పలు రంగాలకు చెందిన ప్రముఖులు పాల్గొన్నారు. ప్రజలు కూడా భారీ సంఖ్యలో హాజరై రతన్ టాటాకు చివరిసారిగా కన్నీటి వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా వారు భారీగా నినాదాలు చేశారు. రతన్ టాటా అమర్ హై అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.



## రెస్ట్ ఇన్ పీస్ టాటాజీ..

### రతన్ మరణంపై గూగుల్ సీఈవో సుందర్ పిచాయ్ సంతాపం

బిజినెస్ టైకూన్, మానవతా మూర్తి రతన్ రతన్ టాటా మరణంపై పలువురు ప్రముఖులు సంతాపం వ్యక్తం చేస్తున్నారు. రతన్ టాటా గొప్పదనాన్ని కొనియాడటంతో పాటు ఆయనతో గడిపిన క్షణాలను స్మరించుకుంటున్నారు. ఈ క్రమంలోనే రతన్ టాటా నిష్క్రమణపై ప్రముఖ టెక్ దిగ్గజం గూగుల్ సీఈవో సుందర్ పిచాయ్ సంతాపం వ్యక్తం చేశారు. రతన్ టాటాతో చివరి సారిగా భేటీ అయిన విషయాన్ని ఈ సందర్భంగా పిచాయ్ గుర్తు చేసుకున్నారు. గూగుల్ కార్యాలయంలో రతన్ టాటాతో చివరిసారిగా సమావేశమయ్యా.. ఆ రోజు మేము వేమో (గూగుల్ సెల్ఫ్-డ్రైవింగ్ కార్ ప్రాజెక్ట్) గురించి చర్చించామని తెలిపారు. రతన్ టాటా విజన్ వినడానికి స్ఫూర్తిదాయకంగా ఉంటుందని కొనియాడారు పిచాయ్. భారతదేశంలోని ఆధునిక వ్యాపార నాయకత్వానికి మార్గదర్శకత్వం వహించడం, అభివృద్ధి చేయడంలో రతన్ టాటా కీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు. భారతదేశాన్ని మెరుగుపరచడంపై టాటా చాలా శ్రద్ధ వహించారని వెల్లడించారు. రతన్ టాటా మరణంపై సంతాపం వ్యక్తం చేసిన పిచాయ్.. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ మేరకు సోషల్ మీడియా (ఎక్స్) వేదికగా సుందర్ పిచాయ్ పోస్ట్ పెట్టారు.

# టెన్నిస్‌లో శిఖరం.. మట్టికోటలో మహారాజు..



## • రిటైర్‌మెంట్ ప్రకటించిన టెన్నిస్ స్టార్ రఫేల్ నాదల్

ప్రపంచ టెన్నిస్‌లో ఓ లెజెండరీ ఆటగాడి శకం ముగిసింది. ఇక ఆడలేనంటూ ఓ దిగ్గజం రాకెట్ పక్కన పడేశాడు. టెన్నిస్‌లో శిఖరంగా వెలుగొందిన అతడు మట్టికోటలో మహారాజుగా పేరొందాడు. 19 ఏండ్లకే తొలి గ్రాండ్‌స్లామ్ టైటిల్‌తో చరిత్ర సృష్టించిన అతడు.. గాయాలతో పోరాడి అలసిపోయి తనకు ప్రాణమైన ఆటకు అల్విదా పలికాడు. అతడే.. స్పెయిన్ బుల్ రఫేల్ నాదల్. అంతర్జాతీయ టెన్నిస్‌లో ఎన్నో చిరస్మరణీయ విజయాలు, గుర్తుండిపోయే పోరాటాలతో అభిమానుల గుండెల్లో నిలిచిన నాదల్ ప్రస్థానం సాగిందిలా.. టెన్నిస్ దిగ్గజంగా కెరీర్ ముగించిన నాదల్ స్పెయిన్‌లోని మల్లోర్కా అనే ద్వీపంలో పుట్టాడు. చిన్నప్పుడే టెన్నిస్‌కు ఆకర్షితుడైన అతడు రాకెట్ అందుకొని తన సొంతూరైన మనకొర్లో స్నేహితులతో కలిసి సాధన చేసేవాడు. సరదాగా మొదలైన అతడి టెన్నిస్ ప్రయాణం ఆ తర్వాత ఈ ప్రపంచానికి ఓ యోధుడిని పరిచయం చేసింది.

### మామయ్యే తొలి కోచ్

పురుషుల టెన్నిస్‌లో నాదల్ ఓ దిగ్గజం కావడం వెనుక అతడి మామయ్య పాత్ర మరువలేనిది. ఎందుకంటే ఆయనే రఫాకు తొలి గురువు మరి. నాదల్ ఆసక్తిని గమనించిన టోనీ నాదల్ అతడికి 2005 నుంచి 2017 వరకూ కోచింగ్ ఇచ్చాడు. ఫుట్‌బాలర్ అయిన మరో అంకుల్ మిగెల్ ఆంజెల్ నాదల్ కూడా రఫాకు మెలకువలు నేర్పేవాడు.

### పిన్న వయసులోనే..

ఆరడుగుల పైబడి ఉండే నాదల్ విజయ ప్రస్థానం 18 ఏండ్ల నుంచే మొదలైంది. 2004లో డేవిస్ కప్‌లో స్పెయిన్ తరఫున అతడు తొలి విజయం నమోదు చేశాడు. అది కూడా అమెరికా స్టార్ ఆండీ రాడిక్‌ను ఓడించి చరిత్ర సృష్టించాడు. అంతేకాదు స్పెయిన్ తరఫున డేవిస్ కప్ గెలుపొందిన చిన్న వయస్కుడిగా నాదల్ రికార్డు నెలకొల్పాడు.

### 19 ఏండ్లకే గ్రాండ్‌స్లామ్

డేవిస్ కప్ విజయంతో ప్రకంపనలు సృష్టించిన నాదల్.. ఆ మరుసటి ఏడాది తన పేరు మరింత గట్టిగా వినిపించేలా చేశాడు. అవును 19 ఏండ్లకే తొలి గ్రాండ్స్లామ్ సాధించి భవిష్యత్ తార నేనే అంటూ ప్రపంచానికి చాటాడు. 2005లో జరిగిన ఫ్రెంచ్ ఓపెన్‌లో నాదల్ సంచలనం సృష్టించాడు. అప్పటికే స్టార్ అయిన రోజర్ ఫెదరర్ను సెమీస్‌లో ఓడించి అందర్నీ ఆశ్చర్యపరిచాడు. ఇక ఫైనల్లోనూ చెలరేగిన ఈ స్పెయిన్ బుల్ మరియానో పురెట్టాకు చెక్ పెట్టి తొలి ట్రోఫీని అందుకున్నాడు. ఆ రోజుతో ఫెదరర్ను ఓడించే.. రేపటి హీరోగా వెలుగొందే యోధుడు పుట్టుకొచ్చాడనే విషయం టెన్నిస్ అభిమానులకు తెలిసొచ్చింది.

### చరిత్ర మరువని ఫైనల్

టెన్నిస్ చరిత్రలో నాదల్ తన ఆత్మీయ ప్రత్యర్థి రోజర్ ఫెదరర్‌తో మరపురాని ఫైనల్ ఆడాడు. 2006, 2007లో వరుసగా వింబుల్డన్ ఫైనల్లో ఫెదరర్ చేతిలో ఓడిన రఫా.. 2008లో విజేతగా అవతరించాడు. టైటిల్ పోరులో స్విస్ స్టార్‌తో నువ్వానేనా అన్నట్టు తలపడ్డాడు. చివరకు 5 సెట్ల థ్రిల్లర్‌లో స్పెయిన్ బుల్‌ను విజయం వరించింది. ఆ ఫైనల్ మ్యాచ్‌ను విశ్లేషకులే కాదు టెన్నిస్ అభిమానులు సైతం గ్రేటెస్ట్ గ్రాండ్ స్లామ్ ఫైనల్‌గా అభివర్ణిస్తుంటారు.

### ప్రియమైన ప్రత్యర్థి ఫెదరర్‌తో..

### 'కెరీర్ గోల్డెన్ స్లామ్'

టెన్నిస్లో కెరీర్ గోల్డెన్ స్లామ్ అంటే.. ఏడాదిలో నాలుగుకు నాలుగు గ్రాండ్‌స్లామ్స్ గెలుపొందడం. 2010లో నాదల్ వరుసపెట్టి ఫ్రెంచ్, వింబుల్డన్, యూఎస్ ఓపెన్ గ్రాండ్‌స్లామ్స్ కొల్లగొట్టాడు. అంతేకాదు 2008 వేసవి ఒలింపిక్స్‌లో పసిడితో మెరిసి కెరీర్ గోల్డెన్ స్లామ్ సాధించాడు. ఆండ్రూ అగస్సీ తర్వాత ఈ ఘనత సొంతం చేసుకున్న రెండో ఆటగాడిగా నాదల్ రికార్డు సృష్టించాడు. అంతేకాదు.. స్వీడన్‌కు చెందిన జోర్న్ బోర్గ్ తర్వాత వరుసగా నాలుగు పర్యాయాలు ఫ్రెంచ్ ఓపెన్ టైటిల్ గెలుపొందిన ఆటగాడిగా నాదల్ రికార్డు పుటల్లోకెక్కాడు. 2006 నుంచి 2008 మధ్య ఫెదరర్‌ను నాలుగు సెట్లలోనే మట్టికరిపించి క్లే కోర్టు కింగ్‌కు ఆవిర్భవించాడు రఫా. మట్టి కోర్టుపై తనకు తిరుగులేదని చాటుతూ.. మకుటం లేని మహారాజుగా వెలుగొందిన నాదల్ రికార్డు స్థాయిలో 14 టైటిళ్లు గెలవడం విశేషం.

### ముగ్గురు మొనగాళ్లలో ఒకడు

టెన్నిస్లో గొప్ప ఆటగాళ్లు ఎందరో ఉన్నారు. కానీ.. రోజర్ ఫెదరర్, నాదల్, జకోవిచ్ మాత్రం వాళ్లకంటే ప్రత్యేకం. ఎందుకంటే.. దాదాపు ఒకేతరంలో పుట్టుకొచ్చిన రాకెట్ వీరులు ఈ ముగ్గురు. గ్రాండ్‌స్లామ్ అయినా.. ఏటీపీ టోర్నీ అయినా ఫైనల్లో ఈ ముగ్గురు మొనగాళ్లలో ఎవరో ఇద్దరు ఫైనల్ ఆడేవాళ్లు. రెండేండ్ల క్రితం(2022) ఫెదరర్ వీడ్కోలు తర్వాత.. నాదల్, జకోవిచ్లు దాదాపు ప్రతి టైటిల్ పోరులో తలపడ్డారు. అలాంటిది.. తొడకండరాల గాయం నాదల్ కెరీర్‌ను ప్రశ్నార్థకం చేసింది. 2023 నుంచి ఆ గాయం నుంచి కోలుకుంటూ.. రాకెట్ పడుతూ వచ్చిన అతడు ఇక అలిసిపోయానంటూ వీడ్కోలు పలికేశాడు.

## భారత ఆటగాళ్లే బెస్ట్ ప్లేయర్లు..

భారత క్రికెటర్ల భీకర ఆటతీరు బంగ్లాదేశ్ బౌలర్ తస్కిన్ అహ్మద్ను ఆశ్చర్యపర్చింది. ప్రపంచంలోనే అత్యుత్తమ క్రికెటర్లు భారత్లో ఉన్నారని పేర్కొన్నాడు. ఎటువంటి పరిస్థితుల్లోనైనా అద్భుతంగా రాణించే శక్తి వారికుందని కితాబిచ్చాడు. భారత్‌దే రెండో టీ20లో బౌలర్లు కొంత కట్టడి చేసినా.. తర్వాత చేతులెత్తేశారు. మ్యాచ్ అనంతరం తస్కిన్ మాట్లాడుతూ ''ప్రపంచంలో వారే (ఇండియన్స్) బెస్ట్ అనడంలో ఏమాత్రం సందేహం లేదు. కేవలం హోం గ్రౌండ్‌లోనే కాదు.. ప్రపంచంలో ఎక్కడైనా వారు రాణించగలరు. వారు మాకంటే అనుభవజ్ఞులు, మెరుగైన ఆటగాళ్లు. పవర్ ప్లేలో మేము మెరుగ్గా రాణించాం. కానీ, చివర్లో వారు అద్భుతంగా బ్యాటింగ్ చేశారు. దురదృష్టవశాత్తు మా స్పిన్నర్లకు దుర్దినం. సాధారణంగా ఈ స్థాయిలో విఫలం కారు. కానీ, ఇది టీ20 క్రికెట్. ఏమైనా జరగొచ్చు. దిల్లీ మైదానం భారీ స్కోర్లకు పేరు పొందింది. ఇక్కడ సగటే 200లకు పైగా ఉంది. మేము మాత్రం మా రెండు మ్యాచ్‌లో దారుణంగా విఫలం అయ్యాం. రెండు మంచి బ్యాటింగ్ ట్రాక్. జట్టుగా మా సామర్థ్యానికి తగ్గట్లు ఆడలేదని పిస్తోంది. ఎప్పుడైనా సరే క్యాచ్లు జారవిడిస్తే.. భారత్ వంటి ప్రత్యర్థిపై భారీ మూల్యం చెల్లించాలి. మార్జిన్ ఆఫ్ ఎర్రర్ తక్కువగా ఉన్నా.. అది భారీ మూల్యం చెల్లించాల్సిందే'' అని తమ జట్టు ఆటతీరును విశ్లేషించాడు. ముఖ్యంగా మైదానంలో డ్యూ కారణంగానే స్పిన్నర్లకు బంతిపై పట్టు లభించక విఫలమైనట్లు అభిప్రాయపడ్డాడు. సూపర్‌ఫామ్‌లో ఉన్న టీమ్ ఇండియా బుధవారం రెండో టీ20లో 86 పరుగుల తేడాతో బంగ్లాదేశ్‌ను మట్టికరిపించింది. నితీశ్‌కుమార్ రెడ్డి (74), రింకు సింగ్ (53) చెలరేగడంతో మొదట భారత్ 9 వికెట్లకు 221 పరుగులు సాధించింది. హార్దిక్ (32) రాణించాడు. లక్ష్య ఛేదనలో బంగ్లా చతికిల పడింది. భారత బౌలర్ల ధాటికి 9 వికెట్లకు 135 పరుగులే చేయగలిగింది. వరుణ్ చక్రవర్తి (2/19), నితీశ్ (2/23) అభిషేక్ (1/10), మయాంక్ యాదవ్ (1/30), అర్షదీప్ (1/26) బంగ్లాను దెబ్బ తీశారు. ఈ విజయంతో మూడు మ్యాచ్‌ల సిరీస్‌లో భారత్ 2–0 ఆధిక్యం సంపాదించింది. ఆఖరి టీ20 శనివారం హైదరాబాద్‌లో జరగనుంది.

## పాకిస్థాన్‌తో తొలి టెస్టు.. విజయం దిశగా ఇంగ్లాండ్

పాకిస్థాన్‌తో జరుగుతున్న తొలి టెస్టులో ఇంగ్లాండ్ విజయం దిశగా సాగుతోంది. తొలి ఇన్నింగ్స్‌ను ఇంగ్లాండ్ 823/7 స్కోరు వద్ద డిక్లేర్ చేసింది. ఈ క్రమంలోనే 267 పరుగుల ఆధిక్యాన్ని సంపాదించింది. మొదటి ఇన్నింగ్స్‌లో 556 పరుగులు చేసిన పాక్.. రెండో ఇన్నింగ్స్‌లోతడబడుతోంది. పేలవమైన ఆటతీరుతో తొలుత వరుసగా వికెట్లు కోల్పోయి తర్వాత కాస్త పుంజుకుంది. నాలుగో రోజు ఆట ముగిసే సమయానికి పాక్ 152/6 స్కోరుతో ఉంది. సల్మాన్ ఆఘా (41 బ్యాటింగ్), ఆమేర్ జమాల్ (27 బ్యాటింగ్) క్రీజులో ఉన్నారు. ఓపెనర్ అబ్దుల్లా షఫీక్ (0) డకౌట్ కాగా.. కెప్టెన్ షాన్ మసూద్ (11), బాబర్ అజామ్ (5), మహ్మద్ రిజ్వాన్ (10) స్వల్ప స్కోర్లకే వెనుదిరిగారు. సైమ్ అయూబ్ (25), సాద్ షకీల్ (29) పరుగులు చేశారు. పాక్ ఇంకా 115 పరుగుల వెనుకంజలో ఉంది. ఇంగ్లాండ్ బౌలర్లలో గస్ అట్కిన్సన్ 2, బ్రైడన్ కార్స్ 2, క్రిస్ వోక్స్ జాక్ లీచ్ ఒక్కో వికెట్ పడగొట్టారు.


### బ్రూక్ 'ట్రిపుల్'.. రూట్ 'డబుల్'

ఇంగ్లాండ్ బ్యాటర్లలో హ్యారీ బ్రూక్ (317; 322 బంతుల్లో 29 ఫోర్లు, 3 సిక్సు) ట్రిపుల్ సెంచరీతో విధ్వంసం సృష్టించగా.. సూపర్ ఫామ్‌లో ఉన్న జో రూట్ (262; 375 బంతుల్లో 17 ఫోర్లు) డబుల్ సెంచరీ బాదేశాడు. దీంతో ఇంగ్లాండ్ టెస్టు క్రికెట్ చరిత్రలో నాలుగో అత్యధిక స్కోరును సాధించింది. బ్రూక్ 310 బంతుల్లో ట్రిపుల్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు.




## ప్రశాంత్ వర్మ కొత్త సినిమా అప్‌డేట్

ప్రశాంత్‌వర్మ సినిమాటిక్ యూనివర్స్ (పీవీసీయూ) నుంచి ప్రతి ఏడాది ఓ సినిమా వస్తుందని ప్రశాంత్ వర్మ చెప్పిన సంగతి తెలిసిందే. తాజాగా పీవీసీయూలో రానున్న సినిమాపై అప్‌డేట్ ఇచ్చారు. గతంలో చెప్పిన 'మహాకాళీ' సినిమా ఈ యూనివర్స్ నుంచి తెరకెక్కనున్నట్లు తెలిపారు. దీనికి సంబంధించిన వీడియోను విడుదల చేశారు. 'మా యూనివర్సుకు కొత్త శక్తి జోడైంది. అత్యంత భయంకరమైన చెడుపై యుద్ధం చేయడానికి కాళికాదేవి స్వరూపం రానుంది. సూపర్ హీరోలు ఎలా ఉంటారో ఈ చిత్రంలో చూపించనున్నాం' అని తెలిపారు. ఇక ఈ సినిమాకు పూజా కొల్లురు దర్శకు రాలు తెరకెక్కించనున్నట్లు ప్రశాంత్‌వర్మ వెల్లడించారు. ఈ సినిమాకు సంబంధించిన మరిన్ని వివరాలను త్వరలోనే వెల్లడించనున్నారు. తన సినిమాటిక్ యూనివర్సుకు సంబంధించి ప్రస్తుతం 20 స్క్రిప్టులు సిద్ధమవుతున్నాయని.. తొలి ఫేజ్‌లో ఆరుగురు సూపర్ హీరోల సినిమాలు తీస్తామని గతంలో ప్రశాంత్ వర్మ వివరించారు. ఈ ఏడాది విడుదలై మంచి విజయాన్ని అందుకున్న 'హనుమాన్'కు సీక్వెల్‌గా రానున్న ' జై హనుమాన్' కంటే ముందు 'అధీర', 'మహాకాళీ' సిద్ధంగా ఉన్నాయని ప్రశాంత్ వర్మ ఓ ఇంటర్వ్యూలో చెప్పారు. వీటితో పాటు నందమూరి వారసుడు మోక్షజ్ఞను పరిచయం చేస్తున్నట్లు కూడా ఇటీవలే తెలిపారు. ప్రశాంత్వర్మ సినిమాటిక్ యూనివర్స్ నుంచి రెండో ప్రాజెక్ట్‌గా మోక్షజ్ఞ సినిమా రానున్నట్లు చెప్పారు. ఈ సినిమాకు తానే దర్శకత్వం వహించనున్నట్లు వెల్లడించారు. ఈ లిస్ట్ చూస్తుంటే ఇండస్ట్రీపై ఏడాదికి ఓసారి ప్రశాంత్‌వర్మ తన మార్క్ చూపించడం ఖాయంగా కనిపిస్తుంది.



## కొండా సురేఖకు కోర్టు నోటీసులు



తన కుటుంబంతో పాటు, కుమారుడు నాగచైతన్య–సమంత విడాకుల వ్యవహారంపై మంత్రి కొండా సురేఖ అనుచిత వ్యాఖ్యలు చేశారని సినీ నటుడు నాగార్జున నాంపల్లి కోర్టును ఆశ్రయించిన సంగతి తెలిసిందే. ఈ పిటిషన్‌పై గురువారం విచారణ చేపట్టిన న్యాయస్థానం మంత్రి కొండా సురేఖకు నోటీసులు జారీ చేసింది. తదుపరి విచారణను ఈనెల 23కు వాయిదా వేసింది. రాజకీయ విమర్శల్లో భాగంగా మంత్రి సురేఖ మాట్లాడుతూ నాగార్జున, నాగచైతన్య, సమంతల పేర్లను ప్రస్తావించారు. ఈ వ్యవహారం తెలుగు రాష్ట్రాల్లో తీవ్ర దుమారం రేపింది. ఈ క్రమంలో నాగార్జున మంత్రిపై నాంపల్లి కోర్టులో క్రిమినల్ పరువునష్టం దావా వేశారు. ఆమె తమ కుటుంబ గౌరవాన్ని, ప్రతిష్ఠను దెబ్బ తీసేలా నిరాధార వ్యాఖ్యలు చేశారని, ఆమెపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని పిటిషన్‌లో కోరారు.

## నా మాట తీరుని దారుణంగా విమర్శించారు

బాలీవుడ్ నటి దీపికా పదుకొణె తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్నారు. ఇందులో తన కెరీర్ గురించి మాట్లాడారు. కెరీర్ ఆరంభంలోనే తాను ఎన్నో విమర్శలు ఎదుర్కొన్నానని చెప్పారు. ముఖ్యంగా తన తొలి సినిమా 'ఓం శాంతి ఓం' రిలీజ్ అయ్యాక.. అందులో తన మాట తీరు చూసి చాలామంది తీవ్ర విమర్శలు చేశారని చెప్పారు. ఆ సినిమాకు వచ్చిన రివ్యూలు చదివి.. తనని తాను ఎంతో మార్చుకున్నానని తెలిపారు. ''బాలీవుడ్‌లో నా తొలి చిత్రం 'ఓం శాంతి ఓం' విడుదలైనప్పుడు, కొన్ని నెగిటివ్ రివ్యూలు వచ్చాయి. అందులో ఒక రివ్యూ నన్నెంతో బాధించింది. నా పని నేను పూర్తిస్థాయిలో చేసేలా చేసింది. నా యాస, మాట తీరు, ప్రతిభ, సామర్థ్యాల గురించి అందులో చర్చించారు. ఆవిధంగా నన్ను నేను మార్చుకున్నా. నెగిటివ్ రివ్యూలు కూడా ఒక్కోసారి మనకు మంచే చేస్తాయి. దానిని మనం తీసుకునే విధానంలో ఉంటుంది'' అని ఆమె చెప్పారు. షారుక్ ఖాన్ కథానాయకుడిగా నటించిన 'ఓం శాంతి ఓం'లో దీపిక పాత్రకు వేరే నటి డబ్బింగ్ చెప్పింది. దీపిక లుక్స్‌తో ఆ వాయిస్‌కు ఏమాత్రం పొంతన కుదరలేదని అప్పట్లో పలువురు విశ్లేషకులు పేర్కొన్నారు.





## మన దేశం కోసం పుట్టినందుకు ధన్యవాదాలు సార్..

ప్రముఖ వ్యాపార దిగ్గజం, టాటా సన్స్ గౌరవ చైర్మన్ రతన్ టాటా (86) వృద్ధాప్య సమస్యలతో ఐసీయూలో చికిత్స పొందుతూ బుధవారం రాత్రి తుదిశ్వాస విడిచారని తెలిసిందే. ఆయన మృతి పట్ల ప్రజలతోపాటు రాజకీయ వేత్తులు, సినీ ప్రముఖులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తున్నారు. దేశానికి రతన్ టాటా సేవలను గుర్తు చేసుకుంటూ ఘనంగా నివాళులర్పిస్తున్నారు.

**భారతీయులందరికీ ఇది బాధాకరమైన రోజు.**

తరతరాలుగా ఏ ఒక్క భారతీయుడు కూడా ఆయన సేవలను ఏదో రకంగా అందుకోని వ్యక్తి లేడు. మన దేశం చూసిన గొప్ప దార్శనికులలో ఒకరు. నిజమైన పురాణ పారిశ్రామికవేత్త, పరోపకారి అని చిరంజీవి ట్వీట్ చేశాడు.

మన జాతికి ఎంత పెద్ద నష్టం.. ఐకానిక్ లెజెండ్.. మార్గదర్శకులు.. ఆయన సామాన్యుడి నుంచి వ్యాపార మార్గదర్శకుల వరకు చాలా మంది జీవితాలను స్పృశించారు. అందరినీ ప్రేమించే పరోపకారి.. రతన్ టాటా సార్ వారసత్వం లక్షలాది మంది హృదయాల్లో నిలిచి ఉంటుందని రాంచరణ్ ట్వీట్ చేశాడు.



టైటాన్ మీరు నిజమైన ఐకాన్.. మీరు లేరన్న వార్త నిజంగా బాధాకరం. మీ ప్రభావం నాపై చాలా ఉంటుంది.. మీ ప్రపంచం ఎప్పటికీ మరచిపోలేనిది.

చరిత్ర మిమ్మల్ని గుర్తుంచుకుంటుంది. మీ విజ్ఞతతో కూడిన పదాలు నన్ను ప్రేరేపించాయి. మీ వినయం, దయతో మమ్మల్ని ప్రేరేపించినందుకు ధన్యవాదాలు. మీ ఆత్మకు శాంతి చేకూరాలని దేవుడిని కోరుకుంటున్నానని సాయిదుర్గ తేజ ట్వీట్ చేశాడు.

చాలా మంది ఒక దేశంలో పుడతారు.. అయితే కొంతమంది దేశం కోసం పుడతారు.. మన కోసం.. భారతదేశం కోసం పుట్టినందుకు.. .ధన్యవాదాలు సార్.. మా ఆలోచనల్లో.. మా హృదయాల్లో.. మీరు జీవించాలి..అని రాంచరణ్ సంతాప సందేశాన్ని పోస్ట్ చేశాడు.

Printed and Published by **VUPPARI RAMESH KUMAR** on behalf of Navatharam Publications Private Limited, Printed at Sree Seshasai Enterprises D.No: 3-88, Gosala village, Penamaluru Mandal, Krishna District 521151(AP), And Published at H.No. 23-3-46, 1st Floor, Katamaraju vari Veedhi, Amaravathi Road, Naidu pet, Guntur (District), AP-522002. **EDITOR: VUPPARI RAMESH KUMAR. RNI Reg No.APTEL/2016/73939.**